
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 06, డిసెంబర్ 2025 16 పేజీలు




# పంచాయతీ సమరంలో సరికొత్త పొత్తులు

**ఖమ్మం జిల్లాలో చిత్ర విచిత్రాల రాజకీయాలు**

**గెలుపు కోసం అప్రకటిత కూటముల రసవత్తరం**

**డబ్బు వర్షం.. ప్రమాణాలు పక్కనపెట్టి పోటీ**

**కోతుల బెడదతో అభ్యర్థుల కొత్త హామీలు**

**స్నేహితులు శత్రువులుగా మారిన గ్రామాల సంగతులు**

2వ పేజీలో...

ఖమ్మం సిటీ బ్యూరో ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల సమరంలో ఖమ్మం జిల్లాలో రాజకీయాలు కొత్త మలుపులు తిరుగుతున్నాయి.ఎవరూ ఊహించని కూటములు గ్రామాల్లో విత్తనాలు వేస్తున్నాయి.గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీల మద్దతు కోసం అభ్యర్థులు అహర్నిశలు తిరుగుతున్నారు.ఒకే పార్టీ నేతలు కూడా వేర్వేరు అభ్యర్థులను ఆశీర్వదించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతి గ్రామం ఒక్కో రాజకీయ ప్రయోగశాలగా మారిపోయింది. పొత్తులు కుదుర్చుకోవడంలో అభ్యర్థులు రాత్రింబవళ్లు సమావేశాలు చేస్తున్నారు.

పక్షపాతాలను పక్కన పెట్టి నాయకులు "ఎవడు గెలుస్తాడో అతడే మనోడు" అనే స్థాయికి దిగజారారు. బీఆర్ఎస్–తెలుగుదేశం

# వేడెక్కుతున్న.. రాజకీయం

**హోరాహోరీగా తలపడుతున్న అభ్యర్థులు**

**డిసెంబర్ 11,14,17 తేదీలలో మూడు విడుతలుగా పోలింగ్**

**చలికాలంలో కాకరేపుతున్న రాజకీయం వ్యూహాలు**

**ప్రతిష్ఠాత్మకంగా స్థానిక సంస్థల ఎన్నికలు**

**కొత్త సంవత్సరానికి స్వాగతం పలకనున్న నూతన సర్పంచులు**

2వ పేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త : గ్రామీణ ప్రజాస్వామ్యానికి తొలి మెట్టుగా జరిగే పంచాయతీ ఎన్నికలు ఈసారి హోరాహోరీగా మారాయి. గ్రామాల్లో నిత్యం కనిపించే పల్లె ప్రశాంతతకు కొద్దిరోజులుగా విరామం లభించింది. ఒక్కో గ్రామం ఒక్కో రంగు, ఒక్కో వర్గం ఒక్కో గూటిగా మారి ఈ చలికాలంలో రాజకీయ వేడి కాక పుట్టించనుంది. గ్రామాలలో రాజకీయ వేడి హడావుడి మొదలైంది. ఆదర్శవంతమైన రాజకీయాలు గ్రామాలలో నెలకొల్పాలి. కక్షలకు గొడవలకు తావు లేకుండా అన్నదమ్ముల వలె ప్రత్యర్థులతో స్నేహశీలుగా ప్రచారం చేసుకోవాలి తప్ప ఎటువంటి అవాంఛనీయ అంశాలకు వెళ్లకుండా తమ గెలుపు కోసం ముందుకి సాగడం మంచిది.

ఖమ్మం జిల్లాలో మూడు విడుతలగా గ్రామపంచాయతీ ఎన్నికలు రణరంగంగా పోరు జరగనుంది. గ్రామాల్లో అభ్యర్థుల పర్యటనలు, ఇంటింటా ప్రచారం, గుంపుల గుంపులుగా తిరుగుతున్న అనుచరులు, యువత తీస్తున్న ర్యాలీలు, రచ్చబండ వద్ద చర్చలు, ఏ ముగ్గురు కలిసిన ఎవరు గెలుస్తారో అనే అంశంపైనే చర్చలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ గ్రామాలలో హడావుడి నెలకొంది.




**పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు భేష్..**

**పోలీసులతో సమానంగా విధులు..**

**ఉమ్మడి జిల్లాలో 1082మంది హోంగార్డులు..**

**నేడు 63వ హోంగార్డుల రైజింగ్ డే**

8వ పేజీలో...

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

పోలీసులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు దేశ సరిహద్దుల్లో 1959 లో హోంగార్డు స్వచ్ఛంద సంస్థ దళాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి స్వచ్ఛంద సంస్థగా హోంగార్డు సంస్థ సేవలందిస్తోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1082 మంది హోం గార్డులు పోలీసులతో సమానంగా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ట్రాఫిక్ విధుల్లో, అధికా రులకు డ్రైవర్లుగా, వీరు విధులు నిర్వర్తిస్తుం టారు. ఎన్నికల సమయంలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తూ చాలీ చాలని జీతాలతో నెట్టుకొస్తున్నారు. తెలంగాణ ప్ర భుత్వం ఏర్పడిన తర్వాత హోంగార్లకు వేతనాలు పెంచారు. అయినా పోలీసులతో సమానంగా విధులు నిర్వ వాస్తున్న హోంగార్డులకు



2వ పేజీలో...

# కలుషితంపై కదలిన ఇరిగేషన్

**హైద్రాబాద్ స్థాయికి చేరిన ఫిర్యాదులు**

**చేపల వ్యర్థాల మళ్ళింపు చట్టవిరుద్ధం**

**రుజువైతే క్రిమినల్ కేసులు పెడతామన్న అధికారులు**

**అదే సమయంలో రైతు చైతన్యం**

**విషపూరిత జలాలను అడ్డుకుంటామంటూ హెచ్చరిక**

**యజమానులు మరోదారి వెదుక్కోక తప్పదు**

**నివేదిక కోరిన ఫిషరీస్ శాఖ**

**అంకమ్మ చెర్వును సందర్శించనున్న ఉన్నతస్థాయి కమిటి**

**రికార్డులు తారుమారు చేసిన తహశీల్దార్ ఎవరు**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

చేపల చెర్వు వ్యర్థాలను అంకమ్మ చెర్వు సాగునీటి జలాల్లో కలుపుతున్నారన్న వార్త రాష్ట్రవ్యాప్తంగా దావాలనంలా వ్యాపించింది.

# గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయం

**(మొదటి పేజీ తరువాయి..)**

### మూడు విడతల్లో పోలింగ్ :

ఖమ్మం జిల్లాలో మూడు విడుతలగా పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం ముమ్మరం చేసింది. డిసెంబర్ 11నకొనిజర్ల,రఘునాథపాలెం, వైరా, బోనకల్లు, చింతకాని, మధిర, ఏన్కూరు, మండలాల్లో జరగనుంది. ఉదయం7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహిస్తూ ఉండగా, అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అదే రోజు గెలిచిన అభ్యర్థుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

రెండవ విడుతలో డిసెంబర్ 14న ఎన్నికలు జరగనున్నాయి. కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఈ ఆరు మండలాలలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహిస్తూ ఉండగా, అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.మూడో విడుతలో డిసెంబర్ 17న ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాలలో ఎన్నికల ప్రక్రియ ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు జరగనుండగా అనంతరం కౌంటింగ్ ప్రక్రియ కొనసాగి గెలిచిన అభ్యర్థుల వివరాలను వెంటనే వెల్లడించనున్నారు.

### గ్రామాల్లో క్షణక్షణం.. ఉత్కంఠత

కేవలం సర్పంచ్ కుర్చీ మాత్రమే కాదు,వార్డు సభ్యులు, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యాలయ నిర్ణయాలు,అందుకే అభ్యర్థుల్లో ఆతృత, అనుచరులలో ఆవేశం కనిపిస్తోంది. అత్యంత ప్రతిష్టత్మకంగా జరిగే ఎన్నికలలో తమ అభ్యర్థి గెలుపు పై ఎంతో ఆశ పెట్టుకున్న ఆశావాహులు గెలుపు ఓటమీలపై సర్వాత్రం ఉత్కంఠత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.ఒక పక్క సాంప్రదాయ పద్ధతుల్లో కండువా కప్పడం, చీర పంచడం వంటి చర్యలు చోటు చేసుకుంటే, మరొక పక్క సోషల్ మీడియా కూడా చేరడంతో వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ చర్చలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.ఒకే కుటుంబం ఇద్దరు సభ్యులు వేర్వేరు అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం.స్నేహితులు, బంధువులు, మిత్రగణాలు కూడా ఈ ఎన్నికల వేడిలో రెండు మూడు వర్గాలుగా విడిపోతున్నాయి.కుటుంబం, కులం, వృత్తి ఆధారంగా ఏర్పడిన గుంపులు అభ్యర్థి అవకాశాలను నిర్ణయిస్తున్నాయి. చేతి లోన ఉన్న మిత్రగణం బలం ఎక్కడైతే ఎక్కువుందో అక్కడే ప్రచారం వేగం పెరుగుతోంది.అభివృద్ధి హామీలతో జనాన్ని ఆకట్టుకునే పోటీలునీటి సమస్య పరిష్కారం కొత్త బోర్లు, మిషన్ భగీరథ కనెక్షన్ల విస్తరణ,సి సి రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణాలు, విద్యుత్ కనెక్షన్లు, వీధి దీపాలు, డ్రైనేజీ నిర్మాణాలు, ఆన్‌లైన్ సేవలు,పాఠశాలలు, అంగన్‌వాడీల అభివృద్ధి, ఒకటేమిటి అందిన కాలికి హామీలు ఇచ్చేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. తమకు ఓటు పడటమే లక్ష ్యంగా పెట్టుకొని హామీల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మహిళల ఓటు కీలకంగా మారింది.స్వయం సహాయక సంఘాల బలం గ్రామాల్లో గణనీయంగా ఉంది.ఎవరు ఏ అభ్యర్థికి పడతారో అన్నదానిపై అభ్యర్థులు ప్రత్యేకంగా దృష్టి పెట్టుతున్నారు.చాలా గ్రామాల్లో మహిళా అభ్యర్థులు సర్పంచ్ స్థానం కోసం పోటీ చేస్తున్నారు.కుటుంబ సభ్యులు నడిపినా, తుది నిర్ణయాలు మహిళల చేతుల్లోనే ఉండటం ఓటర్లను ఆకర్షిస్తోంది.ముందు యువత పెద్దగా ఆసక్తి చూపకపోయినా, ఇటీవల రాజకీయ అవగాహన పెరగడంతో యువత ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.ప్రతీ ఇంటికి వెళ్లి ఓటు అడగడం, సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, ప్రచార ర్యాలీలు నిర్వహించడం ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ వేడి మరింత ఊపోందుకొనుంది. బలబలాలు ఆర్థిక లావాదేవీలు పార్టీ బలం బలగం ఇవన్నీ క్రోడీకరించి ఏ మేరకు ఓటర్లను డబ్బు రూపేనా లేదా సేవ రూపంలో అయినా ఆకట్టుకొని ఎలాగైనా గెలుపే లక్ష ్యంగా ముందుకు సాగనున్నారు.అయితే ప్రజలు స్పష్టమైన అభివృద్ధిని కోరుకుంటున్నారు. అందుకే ఏ అభ్యర్థి విశ్వసనీయత ఎక్కువగా ఉందో ఆ దిశగా మొగ్గుచూపుతున్నారు.జిల్లాస్థాయిలో కలెక్టర్‌ల నుంచి గ్రామ స్థాయిలో స్పెషల్ ఆఫీసర్ల వరకు ఎన్నికల నిర్వహణపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతోంది.మోడల్ కోడ్ అమలు, పోలీస్ బందోబస్తు, ఓటర్ల జాబితా ధృవీకరణ చర్యలన్నీ ఎన్నికలను ప్రశాంతంగా జరిపేందుకు సహాయపడుతున్నాయి.ఇంత హోరాహోరీ పోటీలో ఎవరు గెలుస్తారో ఊహించడం కష్టం.ఆఖరి రోజు వరకు ప్రచారం కొనసాగడంతో గ్రామాల్లో ఉత్కంఠ పెరుగుతోంది.

తీర్పు ఏమిటి? ఎన్నికల రోజు ఉదయం నుంచే ప్రజలు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తారు.ప్రతి ఒక్కరు తమ ఓటుతో గ్రామ భవిష్యత్తును నిర్మించాలనే సంకల్పంతో ఉన్నారు.ఎవరు గెలుస్తారు? ఎవరి చేతిలో పంచాయతీ పడుతుంది?గ్రామాల్లో మార్పు వస్తుందా?అన్న ప్రశ్నలకు సమాధానం పోలింగ్ పెట్టెలు తెరిచిన తరువాతే తెలుస్తుంది.కానీ ఒక విషయం మాత్రం స్పష్టంఈసారి గ్రామపంచాయతీ ఎన్నికలు నిజంగానే హోరాహోరీగా, ఉత్కంఠభరితంగా, ప్రజాస్వామ్య రంగులతొ మెరిసి పోతున్నాయి.

### నూతన సంవత్సరానికి స్వాగతం పలకనున్న నూతన సర్పంచులు పాలకవర్గం :

డిసెంబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా నూతన సంవత్సరానికి కొత్త పాలకవర్గం కొలువు తీరి నూతన హంగులతో కొత్త సంవత్సరానికి ప్రజాప్రతినిధులు స్వాగతం 11 ఉన్నారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం తలపించే రీతిలో గ్రామాల్లో సర్పంచులు ఆకర్షణీయంగా కనిపించనున్నారు.ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. రాజకీయాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. కక్షలకు గొడవలకు ఎటువంటి భేదాభిప్రాయాలకు తావు లేకుండా ప్రత్యర్థుల పట్ల ఎటువంటి కక్షపూరిత ధోరణి లేకుండా స్నేహభావంతో గ్రామాలలో తమ ప్రచారాన్ని కొనసాగించాలి. పదవులు ఈరోజు ఉంటాయి కానీ కక్షలు మాత్రం ఎల్లకాలం నిలిచిపోతాయి. అటువంటి మార్గాల వైపు వెళ్లకుండా స్నేహభావంతో ప్రచారం కొనసాగిస్తే తమకు తమ కుటుంబానికి భవిష్యత్ తరానికి మంచి మార్గాన్ని చూపిన వారిగా మిగిలిపోతారు. అందుకే గ్రామ స్వరాజ్యం నెలకొల్పేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతిని కోరుకునే విధంగా ముందుకు సాగాలని ఆశిద్దాం.

# పంచాయతీ సమరంలో సరికొత్త పొత్తులు

**(మొదటి పేజీ తరువాయి..)**

పంచాయతీ సమరంలో సరికొత్త పొత్తులు

కలయికలుకొన్ని గ్రామాల్లో బీఆర్ఎస్, తెలుగుదేశం కలిసి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి.సాంప్రదాయక విభేదాలను మరిచి రెండు పార్టీల నేతలు ఒకే వేదికపై కనిపిస్తున్నారు.ఈ కూటముల వెనుక ఉన్నది స్వచ్ఛమైన గెలుపు గణితం మాత్రమే అని స్థానికులు చెబుతున్నారు.అభ్యర్థుల మార్పిడి, ఓటు బ్యాంకుల గణాంకాలు, కులవర్గాల లెక్కలు అన్నీ తెర వెనుక సాగుతున్నాయి.సర్పంచ్ పదవి గ్రామానికి ప్రతిష్ట కావడంతో ఎవరు ఏ జెండా వేసుకున్నారన్నది ప్రాధాన్యం కోల్పోతోంది.“పార్టీల పొత్తులు కాదు.. అవకాశాల పొత్తులే“ అంటూ పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ కలయికలతో ఎన్నికల రణరంగం మరింత రసవత్తరంగా మారింది. బీజేపీ–వామపక్షాల సహకారంకొన్ని ఇతర గ్రామాల్లో ప్రత్యర్థిని ఓడించడానికి బీజేపీ, సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం కలిసి విభిన్న కూటములు కడుతున్నారు.ఈ అసాధారణ కలయికలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.ఎడమపక్షాలూ, కుడిపక్షాలూ ఒకే అభ్యర్థి కోసం పనిచేయడం అరుదైన సంఘటనగా భావిస్తున్నారు.అభ్యర్థులు కూడా తమకు లభించిన మద్దతును ఓటర్లకు బంగారమువలే చూపిస్తున్నారు.ఓటర్ల అభీష్టాలు పక్కనపెట్టి నాయకులు వ్యూహాల ఆధారంగా రంగంలో దిగుతున్నారు.విజయం కోసం సిద్ధాంతాలే పక్కనపడతాయన్నదానికి ఇది తాజా ఉదాహరణగా నిలుస్తోంది.ఈ కూటముల ప్రభావం గ్రామాల్లో తీవ్రంగా చర్చకు దారితీస్తోంది. డబ్బు వర్షం.. విలువలు గల్లంతుఈ ఎన్నికలలో డబ్బు విచ్చలవిడిగా ఖర్చవుతుండటం పెద్ద వివాదంగా మారింది.సర్పంచ్ పదవిలో ఆర్థిక లాభం పెద్దగా ఏమీ లేకపోయినా ప్రతిష్ఠ కోసం ఖర్చులు అంచనాలు దాటుతున్నాయి.ఓటర్లకు వివిధ రూపాల్లో ఉపశమనాలు, ప్రలోభాలు చేరుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నాయి.కొన్ని గ్రామాల్లో రాత్రి వేళ నోట్లు, బంగారు నగలు చలామణి అవుతున్నాయంటూ చర్చలు జరుగుతున్నాయి.“సేవ కాదు.. శ్రేణి ప్రెస్టీజ్“ కోసం ఈ పోటీ నడుస్తోందని పలువురు మండలస్థాయి నాయకులు అంటున్నారు.విలువల రాజకీయాలు కనిపించకపోవడం పెద్దల ఆందోళనను పెంచుతోంది.ప్రజాస్వామ్యం కంటే వ్యక్తిగత ప్రతిష్ఠే కీలకమైందన్న భావన బలపడుతోంది. కోతుల బెడదపై హామీలుచాలా గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో ఈ సమస్య ఎన్నికల ప్రధాన అంశంగా నిలుస్తోంది.అభ్యర్థులు ప్రజలకు “కోతుల బెడదను తగ్గిస్తాం“ అని ఇచ్చే హామీతో ఓట్లు కోరుతున్నారు.కొద్దిరోజుల క్రితం పార్లమెంటులో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోతుల విషయం ప్రస్తావించడంతో ఈ అంశం మరింత బలపడింది.ఈ సమస్య ఏ శాఖ పరిధిలోకి వస్తుందో ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ప్రజలను అయోమయంలో పడేస్తోంది.అయితే అభ్యర్థులు మాత్రం ఈ అనిశ్చితిని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు.“కోతులు పోతాయంటే సరిపోతుంది“ అని గ్రామస్తులు చెప్పే స్థితి ఏర్పడింది.హాస్యం, సమస్య, హామీ అన్నీ కలిసిపోయి ఎన్నికలకు కొత్త రుచిని తెచ్చాయి.కుటుంబాల అంతర్గత పోటీలుకొన్ని గ్రామాల్లో సర్పంచ్ స్థానం కోసం ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు బరిలో నిలవడం చర్చనీయాంశమైంది.అత్త–కోడలు, తోటి కోడలు, తల్లి–కూతురు, అన్నదమ్ములు పోటీలో ఉండటం గ్రామాల్లో రాజకీయ వేడి పెంచుతోంది.ఇంటింటా చర్చలు కుటుంబంలో ఎవరు గెలవాలి అన్నదానికే పరిమితమవుతున్నాయి.ఈ విభేదాలు బయటకు రాకపోయినా లోపల ఘర్షణలు తీవ్రంగా మారుతున్నాయి.పచ్చని కుటుంబాలు ఎన్నికలతో నిండుగా కోతలకు గురవుతున్నాయి.కుటుంబ పెద్దలు కూడా ఎవరి వైపు నిలవాలో అయోమయంలో పడిపోతున్నారు.ఈ పోటీలు గ్రామాల్లో రాజకీయాలతో పాటు కుటుంబ బంధాలను కూడా పరీక్షిస్తున్నాయి. స్నేహితులు శత్రువులుగానిన్న మొన్నటి వరకు కలిసి తిరిగిన స్నేహితులే ఈ ఎన్నికల పుణ్యమా అని ఒకరిపై ఒకరు తూటాలు వదులుతున్నారు.ప్రతి స్నేహం రాజకీయ మేఖలలో నిలబడదనే సత్యం మరోసారి బయటపడు తోంది.“నువ్వు గెలిస్తే నేను నిలబడలేను“ అన్న భావనలతో పాత అనుబంధాలు చీలుతున్నాయి.ఒకరి కోసం మరొకరు ఆగి మాట్లాడుకునే రోజులు గతమైపోయాయి.ప్రచారంలో ఒకరిపై మరొకరు కొరడాలు ఝులిపించడం గ్రామాలకు కొత్త పేస్ ఇచ్చింది.ఈ ఎన్నికలు ముగిసిన తరువాత ఈ విభేదాలు చల్లబడతాయో లేదో అనేది ప్రశ్నగా మారింది.స్నేహితుల మధ్య రేఖలు కాస్త దాటితే గ్రామాల్లో వాతావరణం మరింత వేడెక్కే అవకాశాలు ఉన్నాయని పెద్దలు చెబుతున్నారు.గ్రామ పంచాయతీల భవిష్యత్తు..ఈ విచిత్ర సంఘటనలు గ్రామాల్లో ప్రజాస్వామ్యానికి కొత్త బింబాన్ని చూపిస్తున్నాయి.పదవులకు పోటీ పడే వారి ఆశయాలు, ఆలోచనలు, వ్యూహాలు పూర్తిగా మారిపోయాయి.పార్టీ లెక్కలు, కుల లెక్కలు, డబ్బు లెక్కలు అన్నీ కలిసిపోయి ఎన్నికలను మరింత క్లిష్టతరం చేస్తున్నాయి.ఓటర్లు కూడా తమ సొంత అవసరాల ప్రకారం కొత్త రకాల డిమాండ్లు పెడుతున్నారు.అభ్యర్థుల హామీలు ఎంతవరకు నెరవేరతాయో అన్న అనుమానాలు గట్టిగా వినిపిస్తున్నాయి.ఈ ఎన్నికలు పూర్తయ్యాక గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఎలా మారుతుందనే అంశంపై అందరూ దృష్టి పెట్టారు.ఇకపై గ్రామపంచాయతీల భవిష్యత్తు ఈ విచిత్ర పరిస్థితులను ఎలా అధిగమిస్తుందో చూడాలి.

# కలుషితంపై కదలిన ఇరిగేషన్

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభాతవార్త దీన్ని వెలుగులోకి తెచ్చిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఎందుకంటే చిన్న విషయం కాదు. గరిష్ఠంగా వారినికోసారైనా “పాండ్” లోని నీటిని మారిస్తేనే తప్ప చేపలు లేదా రొయ్యల పెంపకం సాధ్యం కాదు. కాగా ప్రస్తుత వివాదాస్పద చెరువులేవైతే ఉన్నాయో, వాటినుంచి తరచూ బయటకు పంపబడే విషపూరిత జలాలు విధిగా అంకమ్మచెర్వు వైపుగానే వచ్చి తీరాలి. తూర్పు దిక్కుకి పల్లం ఉన్న కారణంగా భౌగోళికంగా ఇంతకుమించి దారిలేదు. కాబట్టి ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న “ఫిష్‌పాండ్ వేస్ట్ వాటర్” సాగునీటి జలాల్లో కలపక తప్పదు. ఇది చట్ట విరుద్ధం. ఇంతకుముందే చెప్పినట్లు ఇందులో అనేక విషపూరిత కారకాలు నిండుకుని ఉంటాయి. ఆ సాగునీటి ద్వారా పంటల్లో ఇదంతా చేరితే మానవాళి మనుగడకే చేటు కలుగుతుంది. ఆరోగ్యాలు నిలువునా నాశనమవుతాయి. ఇంతటి అనర్థం ఉన్నందువల్ల రాష్ట్రస్థాయిలో యంత్రాంగం కదిలింది. జిల్లా ఉన్నతాధికారులు కొందరిని ఆగమేఘాలమీద సమాచారాన్ని కోరడంతో ఉరుకులు పరుగులు పెట్టినట్లు చెబుతున్నారు. తక్షణం విచారణ జరిపి, నిజంగానే చేపల చెర్వులనుంచి బయటకు పంపబడే వ్యర్థాలు అంకమ్మచెర్వు లో కలుస్తున్నాయా లేదా తేల్చాలని హుకుం జారీ అయిందట. దీంతో అశ్వారావుపేట ఇరిగేషన్ డిఈఈ కృష్ణ తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. శుక్రవారం సంఘటనా స్థలాన్ని ఇరిగేషన్ బృందం పరిశీలించి ఒక నివేదిక తయారు చేసింది. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. విచారణలో ధృవపడే వాస్తవాల ఆధారంగా సంబంధిత బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టమని తమకు ఉన్నతాధికారులనుంచి ఆదేశాలు అందాయని స్పష్టం చేశారు. మరి వీళ్ళు ఎన్నిరోజుల్లో నిజాలు తేలుస్తారో, బాధ్యుల్ని గుర్తిస్తారో, గుర్తించాక క్రిమినల్ కేసులు పెట్టడానికి ఎన్నిరోజులు పడుతుందో.,ఏదేని కుమ్మక్కు జాప్యంతో అవతలివారికి కలిగే “న్యాయ పర వెసులుబాటు” ఎలా ఉటుందో.,ఇదంతా ఇకపై రోజూ పత్రికలవారు వెంటపడుతూ ఉండాల్సిందే.

### యజమానులకు వేరే దారి ఉందా

చేపల పెంపకమనేది నిషిద్ధం కాదు. పైగా దీనివల్ల స్థానిక శ్రామికులకు ఎంతోకొంత ఉపాధీ దొరుకుతుంది. అందుకనే గిరిజనులు కూడా స్థానికేతర గిరిజనుల వ్యాపారానికి దన్నుగా నిలబడి ఉంటారు. ఐతే వీరి వ్యక్తిగత ప్రయోజనాలకోసం సామూహిక అనర్థాలకు పాల్పడటం సరికాదు. కొన్నివేల కుటుంబాల ఆకలిని తీర్చే పంటల్లో విషపూరిత వ్యర్థాలు చేరితే ఇంతకన్నా ఘోరం మరొకటి ఉండదు కదా. కాబట్టి ఆ చేటుతెచ్చే నీటి మళ్ళింపుకు ప్రత్యామ్నాయాన్ని వెదుక్కుంటే ఎవరికీ ఇబ్బంది ఉండదు. ప్రభుత్వ పరంగా ఉండాల్సిన అనుమతులున్నాయా లేదా అనేది వేరేసంగతి. ఇదిలా ఉండగా ఈ వ్యర్థాల వార్తలపై త్వరలో ఒక నిపుణుల కమిటీ అంకమ్మ చెర్వులోని జలాలపై అధ్యయనం చేయనున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. ఐతే ఇదే విషయానికి సంబంధించి గతంలో పనిచేసిన ఓ తహశీల్దార్ రెవెన్యూ రికార్డులు మార్చి తలలు తీసి తలలు తగిలించినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపైనా లోతుగా పరిశీలన జరపాల్సిన అవసరం ఉన్నది.

# ప్రజా ఆశీస్సులతోనే ముచ్చటగా మూడోసారి బరిలో

-అభివృద్ధే నా తొలి ఎజెండా

-పేద ప్రజల అభ్యున్నతికి కృషి

-నిరుద్యోగ యువతకు ఐటీసీలో ఉపాధి తొలి హామీ

-మల్టీస్పెషల్టీ 100 పడకల వైద్యశాల నిర్మించడం

-సారపాక హద్దు వరకు కరకట్ట నిర్మాణం

-అన్యాక్రాంత భూముల లెక్క తేలాలి

-ప్రధాన కూడలిలో రింగ్ రోడ్డు నిర్మాణానికి నేషనల్ హైవే తో సమన్వయం

**సారపాక,(ప్రభాతవార్త) :**

గత రెండు పర్యాయాలు సర్పంచ్ గా సారపాకలో తాను చేసిన అభివృద్దే బలమని,ప్రజల ఆశీస్సులే తన అండ మాజీ సర్పంచ్, ప్రస్తుత ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ చందునాయక్ అన్నారు. శుక్రవారం సారపాక లోని వసుంధర ఫిల్లింగ్ స్టేషన్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఏ రాజకీయ పార్టీ అండ లేకుండా,కేవలం స్థానికత,గతంలో చేసిన సేవా కార్యక్రమాలనే నమ్ముకుని మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో సుమారు 20 ఏళ్లపాటు సారపాక సర్పంచ్‌గా ఏకధాటిగా సేవలందించి,ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తన తండ్రి ధరావత్ రాజు వారసత్వాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఆనాడు పేద ప్రజలకు తన సొంత భూమిని తన తండ్రి పంచి ఇచ్చిన తరువాత సారపాక మారిందని గుర్తు చేశారు .పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా గత రెండు పర్యాలు సర్పంచిగా ఎన్నికై పని చేయడం జరిగిందని పేర్కొన్నారు. 200611, 2013-18 మధ్య రెండు పర్యాయాలు సర్పంచ్‌గా భారీ మెజారిటీతో విజయాలు సాధించడం జరిగిందని, ప్రజా ఆశీస్సులతో మరోసారి ఇప్పుడు అదే నమ్మకంతో మూడోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టడం జరుగుతుందని తెలిపారు. తాను సర్పంచిగా పనిచేసిన గత పాలనలో సారపాక రూపురేఖలు మారాయని స్థానికులు ప్రజలే బాహాటంగా చెబుతున్నారని, ముఖ్యంగా సంవత్సరాలుగా నామమాత్రంగా ఉన్న ఐటీసీ కంపెనీ పన్నుల వసూలులో చొరవ చూపడంతో కేవలం గతంలో రూ. 18 లక్షలుగా ఉన్న పన్నును, అధికారులతో పోరాడి ఏటా రూ. 1 కోటి 56 లక్షలకు పెంచి, పరిపాలనా దక్షతకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. అంతేకాకుండా మిషన్ భగీరథ రాకముందే సారపాకలో ఇంటింటికీ మంచినీరు, గ్రామ ఫంక్షన్ హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా సారపాకలో ఎన్నికలు లేక అభివృద్ధి కుంటుపడిందని, ఇక్కడ ఉంటున్న కొంతమంది వ్యక్తులు సారపాక అభివృద్ధికి తోడ్పాటు అందించకుండా వారి స్వలాభం కోసం పనిచేశారని వారు నేడు ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని నేడు దొంగేదొంగ అని మాట్లాడుతున్న చందంగా వారి పరిస్థితి మారిందని అటువంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని వారు మాట్లాడే మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. ముచ్చటగా హ్యాట్రిక్ సొంతం చేసుకొని ప్రజా ఆశీస్సులతో నిరుపేదలైన ప్రతి ఒక్కళ్ళ అభ్యున్నతికి కృషి చేస్తాననిపేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం గోదావరి వరదలు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కరకట్ట నిర్మాణం సారపాక హద్దు వరకు చేపట్టే విధంగా కృషి చేస్తానని అన్నారు. సారపాకలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిలోనే స్మశాన వాటిక నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తన హయాంలోనే సారపాక ప్రధాన కూడలిలో ఎన్నో పోరాటాలు చేసి బస్టాండ్ నిర్మించాలని ఇప్పటికీ అది అలాగే ఉందని నేషనల్ హైవే కి ఇరువైపులా 750 మీటర్ల దూరం ఉండేలా రింగ్ రోడ్డు నిర్మాణం నేషనల్ హైవే తో సమన్వయం చేసుకొని నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బస్టాండ్ అభివృద్ధి సెంట్రల్ లైటింగ్ కోసం నిరంతరం కృషి చేసి ప్రజా సంక్షేమానికి పాటుపడతానని స్పష్టం చేశారు. మా నాన్న సేవా స్ఫూర్తి నన్ను నడిపిస్తోంది. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉన్నాను. సారపాకను జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. ఈసారి కూడా సారపాక ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్నాను" అని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ,నూతన వీధిదీపాల ఏర్పాటు, పాత బోర్లకు మరమ్మతులు, అవసరమైన చోట కొత్త బోర్లు, వాటర్ ట్యాంకుల నెలవారీ శుభ్రత, స్థానిక నిరుద్యోగ యువతకు వారి విద్యార్హతల ఆధారంగా ఐటీసీలో వేలమంది నిరుద్యోగులతో ఐటీసీ ముందు గేటు మీటింగ్ ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ అవకాశాల కోసం కృషి, పేద, మధ్య తరగతి ప్రజలకు హౌసింగ్ సమస్యల పరిష్కారం, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సహాయ సహకారాలు అందించడం, వారానికి ఒకసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా గ్రామ శుభ్రత, చెత్త సేకరణ, క్రమం తప్పకుండా ఫాగింగ్, దోమల నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు, పాఠశాలల అభివృద్ధి, మహిళలకు స్వయం ఉపాధి దిశగా ప్రోత్సాహం, నిరుపేదల ఈ గృహ నిర్మాణానికి 1200 రూపాయలకే ఇసుక వచ్చే విధంగా కృషి చేస్తానని, వంద పడకల మల్టీస్పెషల్టీ హాస్పిటల్ నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.



## కామేపల్లి మండలంలో ఐదు కు చేరిన ఏకగ్రీవ పంచాయతీలు ఫలిస్తున్న ప్రభుత్వ ప్రోత్సాహం....

**గ్రామస్తుల తోడ్పాటు...**

**రాజకీయ పక్షాల సమిష్టి సహకారం ఏకగ్రీవ పంచాయతీలకు**

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**కామేపల్లి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):**

రాజకీయ చైతన్యవంతంలో తెలంగాణ రాష్ట్రంలోనే పేరుగాంచిన ఏజెన్సీ మండ లమైన కామేపల్లిలో పంచాయతీ ఎన్నిక లు ఏకగ్రీవ దిశగా పయనిస్తున్నాయి. మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా వాటిలో ఇప్పటివరకు ఐదు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా యి.పాత లింగాల, ఊట్కూర్, లాల్య తండా, కెప్టెన్ బంజర,జోగ్గూడెం పంచా యతీ సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావ డం జరిగింది.మరికొన్ని పంచాయతీలు కూడా ఏకగ్రీవ ఎన్నిక వైపు పయనిస్తున్నాయి.మండల చరిత్రలోనే ఏకగ్రీవ పంచా యతీల సంఖ్య ఎక్కువగా ఈ దఫా ఎన్ని కల్లో ఉండటం విశేషం.ఏకగ్రీవ పంచాయ తీలకు ప్రభుత్వం రూ.10 లక్షల ప్రోత్సా హం ప్రకటించటం,గ్రామస్తుల సహకారం,రాజకీయపక్షాల సమిష్టి తోడ్పాటు తో ఏకగ్రీ వంగా పంచాయతీల ఎన్నికలు జరుగు తున్నాయి.నామినేషన్ల ఉపసంహరణకు శనివారం చివరి రోజు కావడంతో మరికొ న్ని పంచాయతీలు కూడా ఏకగ్రీవం దిశ వైపు పయనిస్తున్నాయి.రాజకీయాలకతీ తంగా ఏకగ్రీవంగా ఎన్నికలు జరుగుతు న్నాయి.కాగా కామేపల్లి మండలంలో ఇప్పటికే ఐదు గ్రామపంచాయతీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం,మరికొన్ని పంచాయతీలు కూడా ఏకగ్రీవం వైపు పయనిస్తుండటం పట్ల ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చ ర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ,జిల్లా కాంగ్రె స్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.వారి ని అభినందించారు.



# నేరాలు-దారుణాలు

## పోలీసుల తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత..

**కూసుమంచి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) :**

ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా కూసుమంచి మండలంలో పోలీసులు శుక్రవారం చేపట్టిన తనిఖీల్లో భారీఎత్తున మద్యం స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే..ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో మూడు వేర్వేరు సంఘటనలలో భారీగా అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కేసునమోదు చేశామన్నారు. కేసు నం.354/2025లో సోనియా నగర్, ఖమ్మం రోడ్ వద్ద కసాని ఎల్లయ్య అనే వ్యక్తిని యూనికార్న్ బైక్‌పై అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకుని అతడి వద్ద నుంచి 40 బాటిళ్ళ (7 లీటర్లు 200 మి.లీ) విలువ రూ.7,920 స్వాధీనం చేసుకున్నాం. కేసు నం.355/ 2025లో గంగాబండ తాండ హైవే ఫ్లైవోవర్ వద్ద కోట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని హోండా షైన్ బైక్‌పై మద్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని 80 బాటిళ్ళ (14 లీటర్లు 400 మి.లీ) విలువ రూ.15,840 స్వాధీనం చేయగా, కేసు నం.356/2025లో హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో భుక్య పవన్ కుమార్ అనే వ్యక్తిని కారులో మద్యం, బీర్‌ను ఐదు అట్టా బాక్సుల్లో తరలిస్తూ ఉండగా పట్టుకుని 162 బాటిళ్ళ మొత్తం 37 లీటర్లు 620 మి.లీ విలువ రూ.31,437 స్వాధీనం చేసుకొని వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసులలో మొత్తం 282 బాటిళ్ళ, 59 లీటర్లు 220 మి.లీ అక్రమ మద్యం విలువ రూ.55,197 స్వాధీనం చేయబడగా, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు ఇటువంటి అక్రమాలకు సహకరించకుండా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏఎస్పీ

**దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) :**

దుమ్ముగూడెం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.



తూరుబాక, నర్సాపురం, డబ్ల్యూఎల్ రేగుబల్లి, అచ్యుతాపురం, ములకపాడు, బట్టిగూడెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల యొక్క పనితీరును అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఏఎస్పీ వెంట దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో వివేక్‌రామ్, సీఐ వెంకటప్పయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంచలనతీర్పు వెలువరించిన భద్రాచలం న్యాయస్థానం

**భద్రాచలంక్రైమ్,(ప్రభాతవార్త) :**

భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మెజిస్ట్రేట్ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. సీసీ నెంబర్ 342/2017 కేసులో నిందితులైన సూర్య మాధవరావు అలియాస్ రఘురావుతో సహ ఐదుగురిపై మోపబడిన అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేసింది. వివరాలలోకి వెళితే బూర్గంపహాడ్ పోలీసులో ఐపీసీ సెక్షన్ 498ఏ (వరకట్న వేధింపులు, వరకట్న నిషేధిత చట్టం (డీపీ యాక్ట్),1961లోని సెక్షన్ 3,4 కింద కేసు దాఖలైంది. కేసుపై శుక్రవారం విచారించిన న్యాయమూర్తి శివనాయక్ సమక్షంలో జరిగిన విచారణలో ప్రాసిక్యూషన్ తరుపున సమర్పించిన సాక్ష్యాధారాలు నిందితులపై మోపబడిన అభియోగాలను, సందేహాతీతంగా నిరూపించలేకపోయారని న్యాయస్థానం స్పష్టం చేసింది. తగిన సాక్ష్యాధారాలు లేనందున నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేసింది. నిందితుల తరుపున న్యాయవాదులు పీ.వీ.కృష్ణమాచారి, పూసల శ్రీనివాసాచారి తమ వాదనలను వినిపించారు.




## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికే తెలుగుదేశం, టీఎన్టీయూసీ మిత్రపక్షాల మద్దతు

**తెలుగుదేశం పార్టీ,టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు**

*సారపాక ,డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

సారపాక గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శివరాం కిషోర్ నాయక్ కు తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి మిత్రపక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నామని టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోటు రంగారావు తెలియజేశారు. సారపాక లోని టిఎన్టియుసి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఇంటి ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన గత పది సంవత్సరాల లో సార పాకలో స్థానిక ఎన్నికలు నిర్వహించలేదని తొలిసారి స్థానిక ఎన్నికలలో మొదటి దశలో భాగంగా సారపాక గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసిన సర్పంచ్ గత పది సంవత్సరాల నుండి స్థానికేతరుడిగానే జీవిస్తున్నారని ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తున్నారని ప్రకటించిన తర్వాత వచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. స్థానికంగానే ఉంటూ ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడంలో తన వంతు సహకారం అందిస్తున్న శివరాం కిషోర్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అయిన కోరారు. గత పది ఏళ్లలో చేయలేని అభివృద్ధిని కిషోర్ నాయక్ ను గెలిపించడం ద్వారా మనం సాధించవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి మిత్రపక్ష నాయకులు వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గాదరామ కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, టి ఎన్ టి యు సి చైర్మన్ గల్లా నాగభూషయ్య, టిడిపి నాయకులు కన్నదారి రమేష్, గుంటుపల్లి రామకృష్ణ, టి ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రీ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి బలపరిచిన కోయగూడెం సర్పంచ్ అభ్యర్థి కుంజ కొండమ్మ ను గెలిపించండి

*బూర్గంపహాడ్, డిసెంబర్ 6 ,ప్రబాత వార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడతలో కోయగూడెం గ్రామపంచాయతీలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ కమ్యూనిస్టుల కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంజకొండమ్మ భారీ మెజారిటీతో గెలిపించాలని టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు పిలుపునిచ్చారు. సారపాకలో టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కుంజా కొడమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఓటమి విజయానికి నాంది అనే నానుడి ప్రకారం ప్రస్తుత స్థానిక ఎన్నికలలో గ్రామ అభివృద్ధి లక్ష ్యంగా బరిలో దిగిన కొండమ్మకు టిఎన్టియుసి, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ మిత్రపక్షాలు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. గత పాలకులు లాగా పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా అభి వృద్ధి కొరకు కేటాయిచి ప్రజల అవసరాలు తీర్చే పనులు చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గాదరామకోటిరెడ్డి, టిఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రీ రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, టిడిపి నాయకులు కన్నదారి రమేష్ ,గుంటుపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.



## బూర్గంపహాడ్ సర్పంచ్ అభ్యర్థి భూపల్లికి టిడిపి, పలుపార్టీలసంపూర్ణ మద్దతు.

**మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, మాజీ సర్పంచ్ పుట్టి కుమారి ల బేషరతు మద్దతు.**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు**

*బూర్గంపహాడ్ డిసెంబర్ 05, ప్రభాత వార్త:*

బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సమావేశంలో బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు కు మండల తెలుగుదేశం పార్టీ తమ మద్దతును ప్రకటించినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి జగదీశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీలో గతంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే సర్పంచులుగా ఎన్నికయ్యారని, తెలుగుదేశం పార్టీకి బలమైన నాయకత్వం కార్యకర్తలు ఉన్నారని, వీరందరూ ఒకే తాటిపై ఉంటారని, తప్పకుండా తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూపల్లి నరసింహారావు గెలుపు ఖాయమని అన్నారు. నిస్వార్ధ నాయకుడు గ్రామ ప్రజల మనసుల్లో ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న వ్యక్తిగా గ్రామ ప్రజల ఆశీస్సులు మెండుగా కలిగిన వ్యక్తిగా నిజాయితీ, నిబద్ధత, రాజకీయ ప్రలోభాలకు లొంగని మనిషిగా గుర్తింపు పొందిన సర్పంచి అభ్యర్థి మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావుకు తెలుగుదేశం పార్టీ తమ సంపూర్ణ మద్దతును తెలియజేసినట్లు తెదేపా రాష్ట్ర నాయకులు పోటు రంగారావు ప్రకటించారు. మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, మాజీ సర్పంచ్ పుట్టి కుమారి బేషరతుగా భూపల్లి కి తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, మాజీ సర్పంచ్ పుట్టి కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు దుద్దుకూరి జ్ఞానేంద్రరావు, గాంధీ రెడ్డి, దుద్దుకూరి శేఖర్, డా. లక్కోజు విష్ణువర్ధన్, దుద్దుకూరి రాజా, సిరిపురపు ప్రసాద్, దుద్దుకూరు రామకృష్ణ, దుద్దుకూరు రమేష్, చంద్రు బాలకృష్ణ, దుద్దుకూరు రాము, బొల్లు శ్రీను, పుట్టి నాగయ్య, బాచిపోయిన నాగరాజు, బర్ల పెదబాబు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ( ఎం) సర్పంచ్ అభ్యర్థి నవీన్ ను గెలిపించండి

**-ఇంటింట ప్రచారంలో పార్టీ శ్రేణులు**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అన్నారు. ప్రగళ్లపల్లి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుర్రం నవీన్ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడి ప్రజలకు అండగా నిలిచేది ఎర్రజెండానేనని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎమ్మెస్సీ, జియాలజీ) చేసిన విద్యావంతుడైన నవీన్ నీ గెలిపించాలని కోరారు. రోజుకో పార్టీ పూటకో జండా పడుతూ అధికారం ఎక్కడ ఉంటే అక్కడకి చేరిపోతు న్న నాయకులను ప్రశ్నించాల్సి న అవసరం ఉందని అన్నారు. నైతిక విలువల విషయంలో సిపిఎం పార్టీ కానీ, పార్టీ నాయకత్వం గానీ ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడదని అన్నారు. రాజకీయ అవకాశవాదానికిగాని, రాజకీయ దిగజారుడుతనానికి గాని దూరంగా ఉంటుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సిపిఎం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, సొసైటీ డైరెక్టర్ ఎలమంచి శ్రీనుబాబు, ప్రగల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి తుర్రం నవీన్, పడుతూరి రాంబాబు, వేముల శ్రీనివాసరావు, వేముల లోకేష్, ఉప్పు ప్రసాద్, బత్తుల బుచ్చిరాజు, ఉప్పు శ్రీనివాసరావు, బత్తుల గోపీనాథ్, బత్తుల సూరిబాబు, యానబోయిన వెంకట్రావు, కృష్ణార్జునరావ్, నల్లగొర్ల ప్రభాకర్, రవి, సతీష్, వేణు, మధు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వసతి సౌకర్యాల పట్ల బాధ్యత తీసుకోవాలి

**-అలసత్వం వహిస్తే కఠిన చర్యలు**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**-నారాయణరావుపేట ఏహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడిని తప్పించాలని పీవో ఆదేశం**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మరియు బాలబాలికలకు చదువుతోపాటు వసతి సౌకర్యాలు విషయంలో సంబంధిత హెచ్ఎం, వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అలాగే ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం లోని గిరిజన సంక్షేమ నారాయణరావుపేట బాలురు మరియు మంగువాయి బడువ బాలికల ఆశ్రమ పాఠశాలలు మరియు గంగారం, ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మంగువాయి బడవ, నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను పరిశీలించి జరుగుతున్న పనులు నాణ్యతగా ఉండేలా చేయాలని సంబంధిత ఇంజనీర్లకు ఆదేశిస్తూ, హెచ్ఎంలు దగ్గర ఉండి మీకు నచ్చిన విధంగా పనులు చేయించుకోవాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా విధులు నిర్వహిస్తూ పై అధికారుల ముందస్తు అనుమతి తీసుకోకుండా సెలవుపై వెళ్లిన నారాయణరావుపేట ఏ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు సోకాజ్ నోటీసులు జారీ చేసి హెచ్ఎం బాధ్యతల నుండి తప్పించాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్‌కు ఆదేశించారు. అనంతరం మంగువాయి బడవ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయానుకూలంగా మెనూ ప్రకారం విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారము అందించాలని, వంట చేసిన తర్వాత ముందుగా హెచ్ఎం వార్డెన్ సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినీ విద్యార్థులకు వడ్డించాలని, ప్రతి నెల రెండవ శుక్రవారం నాలుగో శుక్రవారం తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్ఎం లకు సూచించారు. అనంతరం గంగారం జిపిఎస్ పాఠశాలలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదర్శనగర్ జిపిఎస్ పాఠశాలల్లో సంబంధిత టీచర్ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రతి పిల్లవానికి అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ తప్పనిసరిగా వచ్చేలా చూడాలని, సంబంధిత ఎస్సిఆర్పి వారానికి రెండు రోజులు ఆదర్శనగర్ పాఠశాలల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పిల్లలు గనుక సరిగా అర్థం చేసుకొని చెప్పలేని పక్షంలో తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ సి ఆర్ పి కి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట ఇన్చార్జి హెచ్ఎం బాలాజీ, మంగువాయి బడవ హెచ్ఎం వీరమ్మ, జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు లక్ష్మీ ్మ, నిర్మల మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా గుట్టు రట్టు...

**ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బందే అసలు దొంగలు...**
**సిబ్బంది తో పాటు పిడిఎస్ డీలర్లు కూడా ప్రమేయం**
**భారీ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం**
**విలేఖరుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. అదనపు కలెక్టర్ వివరించిన ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై విశ్వసనీయ సమాచారంతో తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు ఈనెల 2వ తేదీ సాయంత్రం సుమారు 4:15 గంటల సమయంలో జిసిసిఎస్ మాండల్ లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్ పాయింట్) పాల్వంచలో నిఘా ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా ఏపీ 20 ఏవి 1899 (బజాజ్ పల్సర్) నెంబర్ గల మోటార్ సైకిల్‌పై వచ్చిన యువకుడు త్వరలోనే స్టాక్ పాయింట్‌లోకి ప్రవేశించి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ బానోత్ కృష్ణకుమార్‌కు పత్రాలు అందజేయగా, వారు కొంత సమాచారం నమోదు చేసి తిరిగి ఆయనకు అందించారు. ఈ పరిణామంపై అనుమానంతో అధికారులు ప్రధాన గేటు వద్ద అతడిని ఆపి విచారించగా, అతడి పేరు ప్రసాంత్ అని, ఆయన స్టేజ్-। కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌కు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు వెల్లడించాడన్నారు. ప్రశాంత్ వెల్లడించిన ప్రకారం, వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామ్, మల్లారం నుండి సరఫరా కావాల్సిన పిడిఎస్ ఖిసన్న బియ్యంఖిను, మోటార్ సైకిల్ ద్వారా జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి, లారీ నంబర్ టీఎస్ 29 టీ 5139కు సంబంధించిన ట్రక్ చిట్ నంబర్ 4346 తో కలిసి జిసిసి స్టాక్ పాయింట్‌కు తెచ్చి, అక్కడ ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది కలయికతో నకిలీ ఎంట్రీలు చేసి తిరిగి పంపారని నిర్ధారించారు. దీంతో అసలు లారీలో ఉన్న 600 సంచుల పిడిఎస్ బియ్యం (300 క్వింటాళ్లు) నల్లబజారుకు మళ్లించినట్లు తేలింది. ఈ వ్యవహారంలో ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది మరియు పిడిఎస్ డీలర్లు కలిసి పత్రాలలో తప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం కలిగించారు. పంచనామా మరియు స్వీకార వాంగ్మూ లాల ఆధారంగా ప్రసాంత్‌ను అదుపులోకి తీసుకున్నారన్నారు. స్టేజ్-। కాంట్రాక్టర్‌ను కూడా గుర్తింపు... తదుపరి దర్యాప్తులో స్టేజ్-। కాంట్రాక్టర్ ఎన్. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఆయన తన భార్య ఎన్.సరోజా పేరుతో కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నారని, మణుగూరు చెందిన రైస్ మిల్లర్ నరహరి (రమ్యా రైస్ ట్రేడర్స్)కు పిడిఎస్ బియ్యం మళ్లించేందుకు జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను అతని మిల్లుకు తరలించేవారని ఒప్పుకున్నారు. ప్రతి లారీకి రూ.50,000 చొప్పున ఐదు మార్లు పంపినట్లు చెప్పారన్నారు. టీఎస్ 29 టీ 5139 నెంబర్ గల లారీని నగిరిపేట అవుట్‌స్కర్ట్స్‌లో గుర్తించి, డ్రైవర్ అనిల్ కుమార్‌ను విచారించగా, రైస్ మిల్లర్ సూచనల మేరకు లారీ నిలిపివేసినట్లు అంగీకరించాడు. లారీ స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పిడిఎస్ బియ్యం రికవరీ చేశారని చెప్పరు. స్టాక్ పాయింట్ సిబ్బంది, పిడిఎస్ డీలర్లు కూడా ప్రమేయం తదుపరి దర్యాప్తులో ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ కృష్ణకుమార్ ఇద్దరూ ఒప్పుకుని, హమాలి నాగరాజు సహకారంతో పలు ఫేర్‌ప్రైస్ షాప్ డీలర్ల ఒత్తిడికి లోనై నకిలీ ఎంట్రీలు చేసినట్లు వెల్లడించారు. డీలర్లు పిడిఎస్ బియ్యం అందుకున్నట్లుగా బయోమెట్రిక్ సంతకాలు చేసి, అసలు బియ్యం మాత్రం పొందలేదని తేలింది. లారీకి నకిలీ రసీదుల కోసం ఎంఎల్ఎస్ సిబ్బంది లంచాలు కూడా స్వీకరించినట్లు విచారణలో తెలిసిందన్నారు. దర్యాప్తు వివరాలు దర్యాప్తులో ఇప్పటి వరకు.. పిడిఎస్ బియ్యం మళ్లింపులో ఒక మాఫియా రింగ్ పనిచేస్తున్నట్లు భారీ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం జరిగిందని, ఈ వ్యవహారం క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ (316(5)), మిస్‌చీఫ్ (324(3)), మోసం (318(5)), క్రిమినల్ కుట్ర (61(2) బీఎన్ఎస్) కింద నేరమని తగిన సాక్ష్యాలతో నిర్ధారించబడిందని, అలాగే వారు ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ -1955, తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (కంట్రోల్) ఆర్డర్ -2016 నిబంధనలను ఉల్లంఘించినట్లు స్పష్టమైందన్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు నమోదు చేశామన్నారు. సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడనున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో డి సి ఓ ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అంజయ్య ఓ ఎస్ డి తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష

**నేడు ఆర్ జీ 1 జిఎం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష**
**టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** సింగరేణి మెడికల్ బోర్డు తీరుపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్ జీ 1 జిఎం ఆఫీస్ ముందు ఒకరోజు నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాపు కృష్ణ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల పట్ల యాజమాన్యం మెడికల్ బోర్డు పైన వ్యవహరిస్తున్న శైలికి నిరసనగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష ఆర్ జీ వన్ జిఎం ఆఫ్ ఎదుట 06122025 తేదీన ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్నప్పుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆదేశాల మేరకు 80 సింగరేణి కార్మిక వర్గానికి కారుణ్య నియామకం కింద ఇన్వాల్యుడేషన్ చేయగా ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన నాటి నుండి ఆరు బోర్డులు మాత్రమే నిర్వహించి అందులో ఒక బోర్డు రిఫరల్ ఫర్ హైయర్ సెంటర్ వారికి నిర్వహించి ఎనిమిది నెలలు పైబడి అన్ఫిట్ లో ఉంచబడిన కార్మికులను 55 మందిలో ఐదుగురు మాత్రమే అన్ఫిట్ చేయడం అన్యాయమని అదే రకంగా గుండె జబ్బులు పెరాల్సిస్, మూత్రపిండ వ్యాధులు లాంటి దీర్ఘకాల వ్యాధులతో 15 నెలల పైబడి అన్ఫిట్ లో ఉన్న కార్మికులను నవంబర్ నెలలో 130 బోర్డుకు పిలిచి సుమారు 23 మందిని మాత్రమే అన్ఫిట్ చేయడం దుర్మార్గమని తీవ్ర దీర్ఘ కాల వ్యాధులతో నడవలేని స్థితిలో , కదలలేని స్థితిలో ఉన్న కార్మికులను ఫిట్ చేయడం, ఫిట్ ఫర్ సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఇవ్వడం అన్యాయమని అన్నారు. కార్మికుడు పని చేయలేని స్థితిలో కదలలేని స్థితిలో ఉంటే ఈ విధంగా వ్యవహరించడం వల్ల ఆ కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరగడమేనని ఇటువంటి పరిస్థితుల పట్ల గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతా రహిత్యంగా వ్యవహరిస్తూ మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నాయని బోర్డు జరుగుతున్న లోపలను వెంటనే జులై నెలలో, నవంబర్ నెలలో నిర్వహించిన మెడికల్ బోర్డులలో కార్మికులకు జరిగిన అన్యాయాన్ని సవరించడానికి మళ్ళీ ఒక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఫిట్ చేసిన కార్మికులందరినీ బోర్డు కు పిలువాలని డిమాండ్ చేస్తూ ఆర్ జి 1 ఏరియా జి ఏం ఆఫీస్ ముందు నిరసన దీక్ష చేయడం జరుగుతుంది. ఈ దీక్ష కు టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు కార్మికుల సోదరులు పాల్గొనాలి అని కోరడం జరుగుతుంది. ఈ సమావేశంలో తుమ్మ శ్రీనివాస్, ఈశ్వర్, బోరింగ్ శంకర్, ప్రసాద్, అశోక్ వెంకటేశ్వర్లు, జిఎస్ శ్రీనివాస్, ఆంజనేయులు, సరజ్,సూర్యనారాయణ,అనుదీప్,రాజేష్, భాస్కర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిన అన్నదానం

**అమ్మవారికి అభిషేకం నిర్వహించిన కోదుమూరీ బ్రదర్స్**



**చంద్రుగొండ ప్రభాతవార్త** మండలంలోని లంక లవాగు వద్ద వేచి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిన ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం కమిటీ సభ్యులు మండలంలోని వివిధ వ్యాపార వేతలు రైతులు ఉద్యోగులు విరాళాలు ఇచ్చి తమ పేరుపై అన్నదానం నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన కొదుమూరీ తిరుమలరావు పుష్పాంజలి దంపతుల వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి కోదుమూరు బ్రదర్స్ జనార్ధన్ రావు దంపతులు, శ్రీనివాస్ రావు దంపతులు, తిరుమల రావు దంపతులు, సత్యనారాయణ దంపతులు, అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి సన్నిధిన ఆకర్షణీయంగా నిలిచారు వారు ప్రభాత వార్తతో మాట్లాడుతూ మా తల్లి దండ్రులు కీర్తి శేషులు కొదుమూరి వెంకటేశ్వరరావు యశోదమ్మల ఇష్టమై న ఆరాధ్య దైవం (ముత్యాలమ్మ) అమ్మవారి సన్నిధిన అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఎంతో సంతృప్తిని ఇస్తుందని తిరుమలరావు అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుంగ శీను తదితరులు పాల్గొన్నారు

# హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

**హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ శివప్రశాంత్**



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** స్థానిక హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆవరణలో శుక్రవారం మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవని హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ శివప్రశాంత్ అన్నారు. ఈ క్యాంపుని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక బాధ్యతగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ప్రతీ ఏటా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. రక్తం ఇవ్వడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని తెలిపారు. సమాజహితం కోసం అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తొలుత హెచ్డీఎఫ్సీ బ్యాంక్ కొత్తగూడెం బీఎం శివప్రశాంత్ స్వయంగా బ్లడ్ డొనేట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (ఆపరేషన్స్) మేనేజర్ కొత్త వంశీ, జి.మనోజ్ కుమార్, లెక్కల సంపత్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఆర్.ఎం. మేక శ్రీకాంత్, అగ్రి డిపార్ట్మెంట్ క్లస్టర్ హెడ్ కోటేశ్వరరావు, క్రెడిట్ కార్డ్ అసిస్టెంట్ మేనేజర్ యెర్రా లింగేష్, ట్రాక్టర్ లోన్స్ ఎస్ఎం అరుణ్ కుమార్, అగ్రి డిపార్ట్మెంట్ ఎస్ఓ ఉపేంద్ర, యెర్రా సర్వేష్,బ్యాంకు సిబ్బంది,స్వచ్ఛందసేవకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ఈనెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కె సాధ్యం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీ, ఎకరానికి రూ.12వేల రైతు భరోసా, రైతు బీమా, సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ వంటి పథకాలను చెపడుతున్నదన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాలు వంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, బద్ది కిషోర్, సాధం రామకృష్ణారావు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వర్లు, తుమ్మల శివారెడ్డి, కొమరరాజు విజయ్, పిట్టల రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఆవుల మధు, వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ధర్మసోత్ ఉపేందర్, అలెక్స్, నాయక్, అశోక్, బండి నాగరాజు, భాషా, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పతాక నిధికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తొలి విరాళం

**కొత్తగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సాయుధ దళాల దినోత్సవ పతాక నిధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తొలి విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న సైనికుల కోసం పతాక నిధికి ప్రతి పౌరుడు తన వంతు సహకారం అందించడం దేశభక్తి, సామాజిక బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితుల్లో సేవలు అందిస్తున్న భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సిబ్బంది త్యాగాలను ప్రతి భారతీయుడు గౌరవించాలని అన్నారు. వీరి కుటుంబాల సంక్షేమం కోసం పతాక నిధి వినియోగించబడుతుందని పేర్కొంటూ జిల్లా ప్రజలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక వర్గాలు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ల కుటుంబాల పట్ల సమాజం అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పతాక నిధి ద్వారా వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు, సేవలలో గాయపడిన రక్షణ సిబ్బందికి ఆర్థిక సహాయం అందించబడుతుందని వివరించారు. ప్రతి సంవత్సరం సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా ఈ నిధి సేకరణ ద్వారా దేశ రక్షణ వ్యవస్థ పట్ల ప్రజల సమగ్రత, ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి ఎం చంద్రశేఖర్, వింగ్ కమాండర్ రిటైర్డ్ సురేందర్, ఆర్మీ రిటైర్డ్ సుభాని, కృష్ణమూర్తి, అరుణ్ పాల్గొన్నారు.

## నేడు గుమ్మడి నరసయ్య బయోపిక్ తొలి షూటింగ్...

### ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై బయోపిక్... విలేకరుల సమావేశంలో

### శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి



**పాల్వంచ రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రజల మనిషి నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప నాయకుడు గుమ్మడి నరసయ్య జీవిత చరిత్రను బయోపిక్ గా తీసి ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై గుమ్మడి నరసయ్య బయోపిక్ రూపుదిద్దుకోనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల ఆరో తేదీ శనివారం సినిమా తొలి షూటింగ్ ప్రారంభోత్సవ వేడుక అట్టహాసంగా జరగనుందని శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ సినీ నిర్మాత నల్ల సురేష్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ప్రజల మనిషి గుమ్మడి నరసయ్య బయోపిక్ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ నటించిన ఉన్నారన్నారు. పాల్వంచ పెద్దమ్మగుడి వద్ద ఉన్న హెచ్‌కన్వెన్షన్ హాల్లో గుమ్మడి నర్సయ్య సినిమా పారంబోత్సవం ఉంటుందని, ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో కన్నడ సూపర్ స్టార్ గుమ్మడి నర్సయ్య పాత్ర పోషిస్తున్న శివరాజకుమార్, సిని రాజకీయ ప్రముఖులు పాల్గొంటారు. నర్సయ్య జీవితం ఇప్పుడున్న జనాలకు చూపించాలని, ఆయన లాంటి ప్రజలకి సేవచేయలనే మనసున్న నాయకులు రావాలని సంకల్పంతో మా సినిమాకి నిర్మాతగా చెస్తున్నానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు యుగేందర్రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వీ .ఆర్ .కే రెడ్డి, ప్రశాంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ హెడ్ క్వార్టర్లో హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



తెలంగాణ డిజిపి ఉత్తర్వుల మేరకు శనివారం స్థానిక హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్ నందు నందు హోంగార్డుల 63వ ఆవిర్భావ దినోత్సవం జరగనున్నదని రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జి. నరసింహ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హోంగార్డులకు ఆటల పోటీలు, పెరేడు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం, వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా జిల్లా పై అధికారులందరూ హాజరవునున్నారు. ఇప్పటికీ 62 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వారు కొన్ని న్యాయమైన కోరికలను ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అందులో భాగంగా తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, వారికి హెల్త్ కార్డులు మరియు రిటైర్మెంట్ అయిన వారికి ప్రభుత్వం నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం, అలాగే కారుణ్య నియామకాలు, బస్సు పాసులు అలాగే కానిస్టేబుల్ రిక్రూట్మెంట్లో ఎక్స్ సర్వీస్మెన్ వారికి ఇస్తున్న కోటాను తమకు కూడా వర్తింపజేయాలని వారు కోరుకుంటున్నారు.

## హీలర్ సుగుణారావు కి ఘన సన్మానం

### ప్రకృతి వైద్యసేవలకు గుర్తింపు

### అంతర్జాతీయ వాలంటీర్స్ డే వేడుకలు



**కొత్తగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** అంతర్జాతీయ వాలంటీర్స్ డేని పురస్కరించుకుని, కొత్తగూడెంలోని స్థానిక ఎ.వి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన వేడుకల్లో ప్రకృతి వైద్యులు, ప్రముఖ హీలర్ జి. సుగుణారావుని ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఏ. టి. ఇ. సి, ఎ. ఎ. ఎ. ఒ, ఐక్య తల్లిదండ్రుల సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. సన్మానించిన వారిలో సంస్థల నిర్వాహకులు మారుతి రత్నాకర్, లోగాని శ్రీనివాస్, మేకల జ్యోతిరాని, వెంకటేశ్వర్లు, భిక్షపతి, బాలు, కమలారాణి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా , ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సుగుణారావు చేస్తున్న వైద్యసేవలను నిర్వాహకులు కొనియాడారు.

## పేకాట స్థావరం పై దాడి నలుగురు అరెస్ట్

**రుద్రంపూర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

కొత్తగూడెం టు టౌన్ పరిధిలోని ధన్బాద్ ఏరియా లో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో టూ టౌన్ ఎస్ఐ బి కిషోర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేసారు. సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక భాగాన చెట్ల పొదలలో ఆరుగురు వ్యక్తులు చట్ట వ్యతిరేకంగా 52 పేక ముక్కలతో బహిరంగ ప్రదేశంలో డబ్బులు పణంగా పెట్టి అందర్ బాహర్ పేకాట ఆడుతుండగా ఎస్సై తన సిబ్బందితో వారిని పట్టుకోగా ఇరువురు వ్యక్తులు పారిపోయినారని, నలుగురిని పట్టుకున్నారని పట్టుకున్న నలుగురు వ్యక్తులు వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, 2670 రూపాయలు నగదు , పేక ముక్కలు పంచుల సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని పిఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేశారు. పారిపోయిన వ్యక్తుల గురించి నిఘా పెట్టామని చెప్పారు.

## కాలం సాక్షిగా, జీవితం కరిగి పోతుంది.

### షేక్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్.

**రుద్రంపూర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** కాలాన్ని అర్థం చేసుకున్నవారు జీవితాన్ని సార్ధకం చేసుకుంటారని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం శాఖ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ లోని "మస్జిద్ ఎ ఖుభా" లో ఆయన మాట్లాడుతూ... ఈ భూమి మీద అందరికీ సమానంగా లభించేది కాలం మాత్రమే అని, దానిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. జీవితం శాశ్వతం కాదన్న విషయం మరవరాదని. లభించిన జీవిత గడువు ఏ క్షణాన ముగిసిపోతుందో తెలియదు కనుక, లభించిన ప్రతి క్షణం మంచి పనులు కోసం, సమాజహితం కోసం వినియోగించాలని కోరారు. అధర్మ, అన్యాయ పనుల్లో వ్యర్ధమైన పనుల్లో వినియోగిస్తే మరణానంతరం నరకాగ్ని శిక్ష అనుభవించవలసి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షమీం, మదార్, సోను బాయ్, తాజుద్దీన్, షబ్బీర్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవాలకు తలనొప్పిగా మారిన రెబల్స్




సంప్రదింపుల్లో ఇరు పార్టీ నాయకులు

రెబల్స్ తో సంప్రదింపులు.!బుజ్జగింపులు.

సర్పంచ్ రెబల్స్ అభ్యర్థుల నామినేషన్స్

ఉపసంహరణకు ప్రయత్నాలు

రంగంలోకి దిగిన రాయల,పువ్వాళ్ళ

నేడు తెలియనున్న సర్పంచుల జాబితా

ప్రభాతవార్త ముదిగొండ.

మండలపరిధిలో వివిధ గ్రామాల్లో పలు పార్టీల నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు.మండలంలో ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీ పంచాయతీ ఎన్నికల్లో రెబల్స్ తలనొప్పిగా మారారు.అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందిని,మూడు రోజుల క్రితం ముదిగొండ వచ్చి మండలంలో ఎన్నికల రాజకీయ సమీకరణలు పార్టీ,అభ్యర్థులు,రెబల్స్ గురించి ఆరా తీసినట్లు తెలిసింది.అధికార కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసిన రెబల్స్ తో పార్టీ నాయకులకు తలనొప్పిగా మారింది.పార్టీలో రెబల్స్ లొల్లి గుబులు రేపుతుంది.రెబల్స్ నామినేషన్లను ఉపసంహరించేందుకు వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంప్రదింపులు,జరిపి బుజ్జగించినట్లు తెలిసింది.ముదిగొండ పంచాయతీలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు వ్యక్తులు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గురువారం నుండి రంగంలో దిగి రెబల్స్ తో మాట్లాడి నామినేషన్లు విత్ డ్రా,చేసుకోవాలని బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.వారు ముదిగొండ వచ్చి పార్టీ నాయకులు అభ్యర్థులతోపాటు,రెబల్స్ తో,స్థానిక ఫంక్షన్ హాల్ సమావేశం ఏర్పాటు చేసి రెబల్గా వేసిన అభ్యర్థులుతో మాట్లాడి,నామినేషన్లు ఉపసంహరించుకోవాలని కోరినట్లు తెలిసింది. ఒక రెబల్ ఆభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిసింది.మరో రెబల్ అభ్యర్థితో చర్చలు విఫలమైనట్లు తెలిసింది.వనంవారికిష్టాపురం, వల్లభి,బాణాపురం,ముత్తారం,యడవల్లి, బాణాపురం,సువర్ణాపురం, ఖానాపురం గ్రామాలలో పాత కాంగ్రెస్,కొత్త కాంగ్రెస్ నాయకులు పంచాయతీ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థులను రంగంలోకి దింపటంతో గందరగోళంగా మారింది. దీంతో,ఓటర్లలో అయోమయం నెలకొంది.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,గిడ్డింగ్ల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు సువర్ణాపురం,కమలాపురం గ్రామాల్లో శుక్రవారం పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులతో పాటు,రెబల్స్ అభ్యర్థుల గురించి చర్చించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ అభ్యర్థులుగా నామినేషన్స్ వేసిన వారు ఉపసంహరించుకోవాలని కోరారని తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,గ్రామ శాఖల నిర్ణయం మేరకు పంచాయతీ ఎన్నికల్లో కలిసి పనిచేయాలని చెప్పినట్లు తెలిసింది.కాగా రెండు గ్రామాల్లో కాంగ్రెస్తో,బిఆర్ఎస్ దోస్త్ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను సమన్వయ చేస్తూ రెబల్స్ తో బుజ్జగింపుల పర్వం కొనసాగించారు. కాగా నామినేషన్ల ఉపసంహరణ నేటితో ముగియనుంది.




## బోనకల్ గ్రామాన్ని సందర్శించిన ఏసీపీ సాంబరాజు

బోనకల్, ప్రభాతవార్త :



ప్రస్తుతం జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సీసీఆర్బి ఏసీపీ సాంబరాజు శుక్రవారం మధ్యాహ్నం బోనకల్ గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ ల తోపాటు 70మంది వార్డు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి గురించి అన్ని రాజకీయ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ పొదిలి వెంకన్న,పోలీస్ సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు జానకీపురం విద్యార్థిని గద్దల సిరి ఎంపిక

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది .ఈనెల 25వ తేదీ నుండి చెన్నై తమిళనాడు వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి సాహితి జూనియర్ కాలేజీ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యనభిసిస్తూ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధన చేస్తూ తన ఆట తీరుతో జాతీయ స్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం.జాతీయ స్థాయిలో క్రీడాకారిని సిరి ఎంపిక కావడం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.జిల్లా క్రీడా మరియు యువజన అధికారి డి. వై.ఎస్. ఓ శ్రీ సునీల్ కుమార్ రెడ్డి,జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బాలసాని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యాస రామారావు,స్కూల్ గేమ్స్ అడ్వైజర్ శ్రీ సైదులు సిరిని అభినందించారు.టేబుల్ టెన్నిస్ క్రీడలో అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి చేసిన కృషిని,ఆయన అంకిత భావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియాడారు.ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకున్నదని వారు అన్నారు. జాతీయ స్థాయిలో స్థానాన్ని సాధించేందుకు శిక్షణ ఇచ్చిన కోచ్ సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.క్రీడాకారిణి సిరి మాట్లాడుతూ: జాతీయస్థాయిలో స్థానం సంపాదించడం అనేది క్రీడాకారుల కల జాతీయ స్థాయిలో ఆడే అవకాశం వచ్చింది ఈ క్రీడలో ఇది ఒక పెద్ద గౌరవంగా భావిస్తానని,అందుకు మా కోచ్ సాంబమూర్తి కి నా కృతజ్ఞతలు. దీనికి కృషి, క్రమశిక్షణ మరియు క్రీడలో సరైన శిక్షణ అవసరమని,అందుకు కష్టపడి పని చేయటం,సరైన మార్గనిర్దేశం ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో చక్కని ఇండోర్ స్టేడియం, క్రీడాకారుల పట్ల ఆశక్తి కలిగిన ప్రభుత్వ అధికారులు డి.వై.ఎస్. ఓ. సునీల్ కుమార్ రెడ్డి,క్రీడాకారులకు తోడ్పాటును అందించే టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి కోచ్ గాను మాకు దొరకటం మా అదృష్టంగా భావిస్తున్నామని వారికి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## పంట అవశేషాలు కాల్చవద్దు - నేల సారాన్ని కాపాడండి

రైతులకు సూచనలు చేసిన సహాయ వ్యవసాయ సంచాలకుడు

ఎస్. విజయచంద్ర

ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండలం బాణాపురంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయచంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వరి, పత్తి కోత తర్వాత మిగిలే పంట అవశేషాలను కాల్చరాదని రైతులకు సూచించారు.పంట అవశేషాలు కాల్చడం వల్ల భూమి సారం తగ్గిపోతుందని తెలిపారు.మేలు చేసే క్రిమికీటకాలు, సూక్ష్మ జీవులు నశించే ప్రమాదం ఉందన్నారు.వాయు కాలుష్యం పెరిగి పరిసరాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు.అవశేషాలు కాల్చడం వల్ల భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు.ఆస్తులు, పశువులు, పచ్చని చెట్లు నష్టపోతున్నాయని వివరించారు.ఆలస్యంగా కోతకు వచ్చే ధాన్యం కాలిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలని రైతులకు సూచించారు.కలియదున్నితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని చెప్పారు.దిగుబడులు 5 నుండి 10 శాతం వరకూ పెరిగే అవకాశం ఉన్నదని వివరించారు.దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురగిపోతాయని తెలిపారు.డీఏపీ వాడకం సగానికి తగ్గుతుందని చెప్పారు.ఎకరాకు ఒక టన్ను సేంద్రియ ఎరువు సిద్ధమవుతుందని వివరించారు.మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం పాస్ఫరస్ అదనంగా అందుతుందని చెప్పారు.జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతువులు లభిస్తాయని పేర్కొన్నారు.నీటి నిల్వ సామర్థం కూడా పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.రైతులు గుండు రామారావు, లక్ష్మీకాంత, మొక్క నరసింహారావు, కాసయ్య, వీరబాబు తదితరులు ఉన్నారు.



## పంట అవశేషాలు కాల్చకుండా, నేలలో కలియదున్నాలి

మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్

బోనకల్, ప్రభాత వార్త :

మండల పరిధిలో చిరునోముల గ్రామంలో వరి, మొక్కజొన్న, పంటల కోత అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించారు.మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి.ముఖ్యంగా అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి.విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, బాస్వరం లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాల్చడం వలన, పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు లభ్యత తగ్గుతుంది. మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయి. మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముంది.పంట అవశేషాలు నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశమున్నది. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది. కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతం నత్రజని(యూరియా), 4 శాతం పాస్ఫరస్ అదనంగా అందిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మధాతువులు పంటకు మేలు చేకూర్చుతాయి. నేలలో కరుగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. నీటి నిల్వ సామర్థం పెరుగుతుంది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానంలో శాస్త్రోక్తంగా కృత్తిక దీపోత్సవం

**-పోలీసు శాఖ ఆధ్వర్యంలో చుక్కాసుర దహనం**

**-స్వామి వారి సేవలో స్థానికులను భాగస్వామ్యం చేసేందుకు ఈవో కసరత్తు**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం కృత్తిక దీపోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా జరిగింది. గురువారం ఈ కార్యానికి అర్చకస్వాములు అంకురార్పణ చేయగా శుక్రవారం శ్రీస్వామి వారికి బేడా మండపం వద్ద 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా యాగశాలలో పూర్ణాహుతి, చుక్కాసుర వధ కార్యక్రమం జరిగింది. చుక్కాసుర వధ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వారి తిరువీధి సేవకు వెళ్ళి తిరిగి అంతరాలయం వద్దకు చేరుకునే క్రమంలో చుక్కసురుడు అనే రాక్షసుడి పేరిట గడ్డిమోపులను ఏర్పాటు చేయగా ... శ్రీస్వామి వారి రాక్షసుడిని సంహరించినట్లుగా





దహనం కార్యక్రమం చేపట్టారు. కాగా ఈ కార్యక్రమం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు, సీఐ నాగరాజు, ఎస్సైలు సతీష్, రామకృష్ణ, శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**-స్వామి వారి సేవలో స్థానికులను భాగస్వామ్యం చేసేందుకు ఈవో కసరత్తు**

వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా పురప్రముఖులను, వివిధ సంఘాల వారిని పగల్ పత్ ఉత్సవాలలో భాగస్వామ్యం చేయడానికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ కసరత్తులు చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం చిత్రకూట మండపంలో పురప్రముఖులతో సమావేశం నిర్వహించారు. పగల్ పత్తు ఉత్సవాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రవీంద్రనాథ్, ఏఈఓలు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, శ్రీ రామాయణ పారాయణ దారు ఎస్‌టిజి కృష్ణమాచార్యులు, భద్రాచలంలోని వివిధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## పాయం మాట తప్పారు పార్టీ కట్టుబడి ఉంది

**మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు,**

**మాజీ వైస్ ఎంపీపీ కేవీ రావు,**

**మాజీ ఉప సర్పంచ్ పి. శంకర్**

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 5:**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిడిపి మద్దతుతో విజయం సాధించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ పార్టీకి ఇచ్చిన మాట తప్పినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇచ్చిన మాటకి ఖచ్చితంగా కట్టుబడి ఉందని డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య చెప్పినట్లు మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ కేవీ రావు, మాజీ ఉప సర్పంచ్ పుచ్చ కాయల శంకర్ తెలిపారు. మణుగూరులో శుక్రవారం వారు విలేకరుల తో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ లీడర్లు స్నేహపూర్వక మైత్రిని కొనసాగిస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు సహకరించడం జరిగిందన్నారు. ఆ సమయంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసి ఒత్తిడిలు తెచ్చినా వారి బెదిరింపులకు తలొగ్గకుండా ఎమ్మెల్యే పాయం గెలుపు కోసం కష్టపడడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు పూర్తిగా ఉంటుందని సమితి సింగారం గ్రామపంచాయతీ సిట్టింగ్ సర్పంచ్ స్థానాన్ని తిరిగి గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆ మాట తప్పారనే విషయాన్ని టిడిపి లీడర్లు ఇటీవల తుళ్లూరి బ్రహ్మయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆరోజు చర్చల్లో ఉన్న డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య తో పాటు రాష్ట్ర పార్టీ లీడర్లు ఇచ్చిన మాటకు కట్టుబడి టిడిపి అభ్యర్థి బచ్చల భారతి గెలుపు కోసం ప్రచారం చేయడం జరుగుతుందని ఇందుకు బ్రహ్మయ్య హామీ ఇచ్చారని అన్నారు. అయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో టిడిపి సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతిని భారీ మెజారిటీతో గెలిపించి తమ నైతికతను చాటుకుంటామని, ఎన్నికలు ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.



# సరిలేరు.. మీకెవ్వరు..!

**పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు భేష్..**

**పోలీసులతో సమానంగా విధులు**

**ఉమ్మడి జిల్లాలో 1082మంది హోంగార్డులు**

**నేడు 63వ హోంగార్డుల రైజింగ్ డే**



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

పోలీసులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు దేశ సరిహద్దుల్లో 1959 లో హోంగార్డు స్వచ్ఛంద సంస్థ దళాన్ని ఏర్పాటు చేశారు. అప్పటినుండి స్వచ్ఛంద సంస్థగా హోంగార్డు సంస్థ సేవలందిస్తోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1082 మంది హోం గార్డులు పోలీసులతో సమానంగా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ట్రాఫిక్ విధుల్లో, అధికా రులకు డ్రైవర్లుగా, వీరు విధులు నిర్వర్తిస్తుం టారు. ఎన్నికల సమయంలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తూ చాలీ చాలని జీతాలతో నెట్టుకొస్తున్నారు. తెలంగాణ ప్ర భుత్వం ఏర్పడిన తర్వాత హోంగార్లకు వేతనాలు పెంచారు. అయినా పోలీసులతో సమానంగా విధులు నిర్వ వాస్తున్న హోంగార్డులకు పోలీసుల మాదిరిగా సౌకర్యాలు లు మాత్రం కల్పించలేదు. ఖమ్మం కమిషనరేట్ పరిధి లో 560 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉంటేనే వారికి వేతనం వస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హోంగార్డులు ఆర్టీసీ,ఫైర్ స్టేషన్,ట్రాఫిక్, ఎక్సైజ్, ఆర్టీవో, కోర్టులు వంటి ప్ర భుత్వ ప్రైవేటు రంగసంస్థల్లోనూ ఆన్ డ్యూటీ పేమెంట్ పై విధులు నిర్వర్తిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ లతో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ సెలవులు మాత్రం ఉండవు. కేవలం వీధుల్లో ఉంటేనే వేతనం చెల్లిం పులు జరుగుతుంటాయి. దీంతో ఒక్కరోజు సెలవు లేకుం డా విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి హోంగార్డులది. అత్యవసర పరిస్థితుల్లో సెలవుపై వెళ్లాల్సి వస్తే వేతనంలో కోత విధిస్తున్నారు అధికారులు.

**నేడు 63వ హోంగార్డు ల రైజింగ్ డే**

హోంగార్డుల 63వ రైజింగ్ డే సంద ర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం రైజింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. హోంగార్లకు పోలీస్ అధికారులు ఆటలు పోటీలు సైతం రైజింగ్ డే సందర్భంగా నిర్వహిస్తారు.

**ఆరోగ్య భద్రత వర్తింపజేయాలి : పెనుమాల శ్రీనివాసరావు, ప్లాటూన్ కమాండర్**



ఆరోగ్య భద్రతను హోంగార్డు ఆఫీసర్లకు కూడా వర్తింపజేయాలని కోరుకుంటున్నాము, పోలీసులతో సమానంగా విధులు నిర్వ ర్తిస్తున్న హోంగార్లకు, వారికుటు బసభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉన్నతాధి కారులను వేడుకుంటున్నాము.

**కారుణ్య నియామాకాలు వెంటనే అమలు చేయాలి : ఈ వెంకటేశ్వర్లు, ప్లాటూన్ కమాండర్**

కారుణ్య నియమకాలను వెంటనే అమలు చేయాలి ప్రతి సంవత్సరం యూనిఫామ్ అలవెన్స్ ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం.మహిళా హోంగార్డులకు రక్షణ కల్పించాలి.

**సాధారణ సెలవులు వర్తింపజేయాలి : గూడూరు సత్యనారాయణ, హోంగార్డు**



ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాదిరిగా సాధారణ సెలవులను హోంగార్డులకు కూడా వర్తింపజేసే విధంగా తమకు వర్తింపజేయాలని కోరుకుంటున్నాం.

**వేతనాలు పెంచాలి : రషీద్, హోమ్ గార్డ్**



పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు ప్రభుత్వం జీతాలు పెంచాలని కోరుకుంటున్నాం, హోంగార్డులకు పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి.




# కుటుంబ నియంత్రణలో మగవారు భాగస్వామం కావాలి

## డాక్టర్ ప్రదీప్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్

## కోత, కుట్టు లేని వేసెక్టమి ఆపరేషన్ చేసిన డా.రమేష్

**ఖమ్మం వైద్య విభాగం డిసెంబర్ 5 (ప్రభాత వార్త)**

కుటుంబ నియంత్రణలో మగవారు సైతం భాగస్వాములు కావాలని డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ అన్నారు. బుధవారం కల్లూరు సిహెచ్సి లో కుటుంబ నియంత్రణ భాగంగా వెసెప్టమి ఆపరేషన్ చేయించుకున్న ఒక మగ మనిషి ని అభినందించారు. కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో



మగవారి భాగస్వామ్యం పెంచాలనే ఉద్దేశ్యంతో కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. ప్రదీప్ బాబు ఆధ్వర్యంలో కల్లూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డా. నవ్య కాంత్ లంకాసాగర్ పరిధిలోని తెలగవరం సబ్ సెంటర్ నుంచి వచ్చిన వ్యక్తికి కల్లూరు సి.హెచ్.సి. సర్జన్ డాక్టర్ రమేష్ స్వామి కోత కుట్టు లేని వేసెక్టమి ఆపరేషన్ చేసి 2 గంటల్లో సురక్షి తంగా ఇంటికి పంపారు. జిల్లాలో ఎక్కడైనా సరే మగవారు ఆపరేషన్ కోసం సిద్ధంగా వుంటే స్పెషలిస్ట్ డాక్టర్లచే పూర్తిగా ఉచితంగా, సురక్షి తమైన కొత్త కుట్టు లేని వాసేక్టమి ఆపరేషన్ చేయడానికి స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో వున్నారని కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. ప్రదీప్ బాబు తెలిపారు. కుటుంబంలో స్త్రీల మానసిక శారీరక ఉపశమనం కోసం బాధ్యతలను మగవారు పంచుకొని కుటుంబ మనుగడకోసం, సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని, అతి సులువైన, సురక్షి తమైన, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని, మగవారి పటిమకు ఇబ్బంది కాని వేసేక్టమి ఆపరేషన్ చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. ఏరియా హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, డిసెంబర్ 5(ప్రభాత వార్త)**




అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు శుక్రవారం అనాధ మృత దేహానికి అన్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఇటీవల బోనకల్ పోలీస్ పరిధిలో గుర్తుతెలియని సుమారు 75 సంవత్సరాల వృద్ధుడు చనిపోగా బోనకల్ పోలీస్ మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్రపరిచినారు. మృతదేహం కోసం ఎవరూ రానందున అనాథ మృతదేహం గా భావించిన పోలీసు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి అనుమతి పత్రం ఇచ్చినారు కావున అన్నం ఫౌండేషన్ మార్చురి నుండి మృతదేహాన్ని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని గౌరవప్రదంగా బల్లేపల్లిలోని వైకుంతధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ దిశ-2047" లక్ష్యాలతో ఖమ్మం కార్పొరేషన్ ముందడుగు

## భవిష్యత్ పట్టణ అభివృద్ధి పై కమిషనర్ నేతృత్వంలో సమీక్షా సమావేశం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త డిసెంబర్ 05:**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్"తెలంగాణ దిశ-2047" కార్యక్రమంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పట్టణాల భవిష్యత్ రూపకల్పన, శుద్ధి కార్యక్రమాల వేగవంతం, ఆధునిక సేవల విస్తరణ, పౌర జీవన ప్రమాణాల పెంపు వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో పట్టణాభివృద్ధి పథకాల అమలు, కొనసాగుతున్న ప్రగతి, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలపై వివరణాత్మకంగా చర్చించగా, ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కీలక కార్యక్రమాలను అధికారి అభిషేక్ అగస్త్య ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా రోటరీ నగర్‌లో ప్రారంభించిన నిరంతర తాగునీటి సరఫరా కార్యక్రమం ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ చర్య నగరంలో తాగునీటి సమస్యలను శాశ్వతంగా తగ్గిస్తూ పౌరులకు నిరంతర సరఫరా అందించే దిశలో ఒక పెద్ద ముందడుగని సమావేశం లో పేర్కొన్నారు. అలాగే ఖమ్మం నగర డంపింగ్ యార్డు వద్ద చేపట్టిన జీవశుద్ధి చర్యలు (బయో రీమిడియేషన్) నగర శుభ్రతను మెరుగుపర్చడంలో ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని వివరించారు. చెత్తను శాస్త్రీయంగా నిర్వహించేందుకు తీసుకున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నదని అన్నారు. నగర రవాణా వృద్ధి, రహదారి విస్తరణ అవసరాల నేపథ్యంలో ప్రధాన రహదారి విస్తరణ పనుల అమలు గురించి కూడా కమిషనర్ ప్రతినిధ్యం సమర్పించారు. వాహన రద్దీ తగ్గింపు, వేగవంతమైన రవాణా సౌకర్యం, భవిష్యత్ పట్టణ విస్తరణకు అనుగుణంగా రహదారి నిర్మాణం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సమావేశం ద్వారా భవిష్యత్ పట్టణ అభివృద్ధి, శుద్ధి వ్యవస్థల బలోపేతం, పౌర సేవల ఆధునీకరణ, పర్యావరణ రక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. రానున్న దశాబ్దాల్లో ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ చర్చలు ఒక ముఖ్య మార్గదర్శకంగా నిలిచాయి.

# కరాటేలో న్యూఇరా విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 5, ప్రభాత వార్త:**

నూతన యుగానికి ప్రతీకగా నిలిచే న్యూఇరా స్కూల్ విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ, శారీరక ,మానసిక అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా ప్రతిభ పాటవాళ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కరాటే నిపుణులు డబ్ల్యూ ఎఫ్ఎస్ కెఓ తెలంగాణ అధ్యక్షులు వి.చంద్రశేఖర్ విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థుల్లో కనిపించిన క్రమశిక్షణ, నేర్చుకునే తపన, గురువుల పట్ల గౌరవం, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఉన్న ఆసక్తి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. 40 మంది విద్యార్థులకు వివిధ రకాల బెల్ట్స్ ను బహుకరించారు. 17 మంది విద్యర్థులకు ఎల్లో బెల్ట్, 16 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్, నలుగురు విద్యార్థులకు గ్రీన్ బెల్ట్, ఒకరికి బ్లూ, ఇద్దరికి బ్రౌన్ బెల్ట్, అందజేశారు. ఈ కఠోర సాధనకు శిక్షణ ఇచ్చిన న్యూఇరా విద్యాసంస్థల కరాటే ట్రెయినర్ సయ్యద్ మహబూబ్ పాషా కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వివిధ రకాల బెల్ట్ సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు , డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు అభినందించారు.



# బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు

## నాలుగు రోజుల్లో 4 లక్షల విలువ చేసే 6 వందల లీటర్ల మద్యం సీజ్.

## టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**



గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పలు గ్రామాలలో టాస్క్ ఫోర్స్ బృందాలు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, రఘునాదపాలెం, చింతకాని, జులీ బంజారా, ముదిగొండ, ఖమ్మం రూరల్, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, వెంసూర్ లోని వివిధ ప్రదేశాలలో బెల్టు దుకాణాలపై ప్రత్యేక దాడి నిర్వహించి 35 వేల రూపాయల విలువ గల ।లీసిలి మద్యం సుమారు 600 లీటర్లను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించి నట్లు తెలిపారు. ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 42 వేల విలువ చేసే 240 లీటర్ల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# భలే మంచిరోజు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

సుధాస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వర రావు జయంతిని పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "భలే మంచి రోజు" కార్యక్రమం ఈ నెల 7న ఖమ్మం లోని భక్తరామదాసు కళాక్షేత్రం లో నిర్వాహిస్తున్నట్లు ఆ సంస్థ బాద్యులు డాక్టర్ టీ వాసుదేవ్, శత గోప్నా సుదర్శన్, వినీలా సుదర్శన్, ఎస్ వి రమణ తెలిపారు. శుక్రవారం ఖమ్మం లో ఈ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో వరుసగా క్రమం తప్పకుండా చేస్తున్న 29వ కార్యక్రమం అన్నారు. సంగీత ప్రియులు, ఘంటసాల అభిమానులు పుష్కలంగా ఉన్న ఖమ్మంలో దాతలు కూడా ప్రతి ఏటా సహృదయం తో పూర్తి స్థాయి లో సహకరించడంతో ఈ




కార్యక్రమం ఏ ఏటికాఏడు సంగీత భరీతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఈ కార్యక్రమం విజయపథంలో నడవటానికి కారకులైన స్వర్గీయ పంచాంగం విజయసారధి స్మృతిలో ఈ కార్యక్రమం ఆయనకు నివాళిగా అంకితం ఇస్తూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి హెచ్ అరుణ్ కుమార్, గౌరవ అతిధులుగా ఎస్పీ బాలసుబ్రమ్మణ్య బాల్యమిత్రులు చెన్నైకి చెందిన జి వి మురళి, తెలుగు, హిందీ, కన్నడ సినీ గీత సాహిత్య విశ్లేషకులు జి వి శేషుబాబు, ఆత్మీయ అతిధులుగా మహ్మద్ అజీజ్, మహ్మద్ జాన్ సాహెబ్, కాళ్ళ పాపారావు, కాటమనేని రమేష్, తదితరులు హాజరు అవుతున్నారని చెప్పారు. అనంతరం జరిగే భలే మంచిరోజు సంగీత ఝరి లో గాయని గాయకులు బి ఏ నారాయణ, కే ప్రవీణ్ కుమార్, జి వినోద్ బాబు, ఎస్ వి రమణ, సురేఖా మూర్తి, గాయత్రీనారాయణన్ సురభి శ్రావణి తదితరులు తమ గాన మాధుర్యం తో అల్లరిస్తారని చెప్పారు. వినోద్ బాబు బృందం వాయుధ్య సహకారం అందిస్తున్న ఈ కార్యక్రమానికి పాడుతా తీయగా ఫెమ్ రాం ప్రసాద్ పర్యవేక్షణ చేస్తారని, హైదరాబాద్ కు చెందిన శ్రీమణి వ్యాఖ్యతగా వ్యవహారిస్తారని తెలియజేసారు. తోలుత శ్రీ ఇంద్రానో మిక సంగీత నాట్యాలయం వారిచే నృత్యప్రదర్శన ఉంటుందని చెప్పారు.

# అత్యంత భక్తి శ్రద్ధల తో మహా పడి పూజ

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 5 :**

మణుగూరులోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల శివాలయం పీఠంలో గురువారం రాత్రి అయ్యప్పస్వామి మహపడిపూజ మహోత్సవం యాకయ్య గురుస్వామి, అర్చకులు బాలాజీ శర్మ నేతృత్వంలో అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. అయ్యప్ప మాలలు ధరించిన వర్రే వెంకటేశ్వరరావు ( కిరణ్), కనుకు రమేష్, నరేంద్ర రెడ్డి, నిమ్మనగోటి పుల్లారావు, నిమ్మనగోటి అఖిల్ స్వాముల ఆధ్వర్యంలో అర్చకులు బాలాజీ శర్మ కలశాలు పెట్టి వేద మంత్రోచ్చారణతో అంగరంగ



వైభవంగా మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన హరిహర తనయుడు తన్మయత్వం చెందేలాగా శరణం శరణం అయ్యప్ప స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో భజన కీర్తనలతో స్వాములు, భక్తులు పరవశిం చిపోయారు. అనంతరం మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాథ స్తోత్ర రత్నావళి, మంగళ హారతి,క్షమాపణ మంత్రాన్ని తో పూజ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నుకలపాటి నాగేశ్వరరావు, బోడ బాలాజీ, మోర్ శ్రీను, సత్తి, మోహన్ లాల్, సదానందం, కన్నె, కత్తి, గద, పెరు స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఎన్నికల నియమావళి పాటించాలి

### మణుగూరు సీఐ పాటి నాగబాబు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్5:**



ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఎన్నికల నియమావళి పాటించాలని, ప్రచారాలు ప్రశాంతంగా నిర్వహించు కోవాలని మణుగూరు సీఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలో జరిగిన గ్రామ పంచాయతీల ఎన్నికల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకమని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలన్నారు. ఇందు కోసం నిర్వహణకు పోలీసు శాఖ ప్రణాళికతో పని చేస్తుందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి పోలీసులు పూర్తి రక్షణ కల్పిస్తారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఘర్షణలు, గొడవలు సృష్టించే వారిపై దృష్టిసారించమని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన జడ్పీ సీఈవో నాగలక్ష్మి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 5 :**

మణుగూరు మండలంలో శుక్రవారం జడ్పీ సీఈవో నాగలక్షి ్మ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆమె మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని, పకడ్బందీగా ఎన్నికల నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 05.**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచడంతోపాటు, నాణ్యమైన భోజనం వసతి సౌకర్యాలు అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్షి ్మ అన్నారు. మండలంలో శుక్రవారం పర్యటించిన ఆమె భూపాలపట్నం ప్రాధమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థుతల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల మినిట్స్.తరగతివారీగా వారి సామర్థ్యాలను పరిశీలించారు.బుక్స్,లైబ్రరీ రిజిస్టర్ తో తోపాటు పాఠశాలలో పలు రికార్డ్స్ లను పరిశీలించారు ఎంఈఓ నాగయ్య,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ సర్పంచ్ అభ్యర్థికి మా పార్టీ సపోర్టు లేదు

### మణుగూరు మండలం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 5:**



మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీలో అధికారపార్టీ కాంగ్రెస్ సొంతగా సర్పంచ్ అభ్యర్థిని పెట్టడం జరిగిందని, టీడీపీ అభ్యర్థికి ఎటువంటి సపోర్ట్ చేయటం లేదని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొందరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే ఎమ్మెల్యే పాయం పై అక్కసు తో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టిడిపి నాయకులు కాంగ్రెస్ మద్దతు ఇచ్చినట్లుగా పార్టీ కి తెలియకుండా తమ పార్టీ పేరును వాడటం పద్ధతి కాదన్నారు. ఈ విషయం పై ఇప్పటికే పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ స్వార్ధం కోసం కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు టిడిపితో కలిసి కాంగ్రెస్ పార్టీ ని, స్థానిక ఎమ్మెల్యేను అబాసు పాలు చేయాలని కుట్రలు చేస్తున్నారని దీన్ని సహించమని అన్నారు. వీరు బీఆర్ఎస్ పార్టీతో కూడ చీకటి ఒప్పందాలు చేసుకున్నారని అన్ని విషయాలను కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దృష్టిలో పెట్టమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డమైన నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలమురి రాజు, సామా శ్రీనివాస్ రెడ్డి, కూచిపూడి బాబు, కూరపాటి సౌజన్య,శివ సైదులు,కురం రవి, రహీం పాషా, వరలక్షి ్మ, రామిరెడ్డి తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.




## ధాన్యంను సురక్షితంగా నిల్వ చేయాలి

### మణుగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రను సందర్శించిన పిఏసిఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరావు

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 5 :**



వర్ష వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఇప్పటికే వచ్చిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన షిఫ్ట్ చేసి సురక్షి తంగా నిల్వ చేయాలని మణుగూరు పీఏసీ ఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. అయన శుక్రవారం మణుగూరు మండలం లోని తిర్లాపురం గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు, వడపోత, నిల్వ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన ముఖ్యమైన సూచనలు చేస్తూ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే పీపీసీ కి తీసుకురావాలన్నారు. ఇప్పటికే వచ్చిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన షిఫ్ట్ చేసి సురక్షి తంగా నిల్వ చేయాలని అని తెలిపారు. ముఖ్యంగా పీ పీ సీ కార్యకలాపాలను వేగవంతం చేయాలని, సకాలంలో రైతుల ధాన్యం కొనుగోలు పూర్తిచేసి కృషి చేయాలని సీ ఈ వో కి సూచించారు. ఈ కార్యక్రమములో సంఘ సీఈవో సునీల్, కంటెం రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించనున్న మంత్రి సీతక్క

**పినపాక,ప్రభాత వార్త,డిసెంబర్ 5**



రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క నేడు మండలంలో పర్యటించ నున్నారు. మండల పరిధిలోని మల్లారం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చందా వరప్రసాద్ గెలుపుకోసం ఆమె ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి.గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలనే లక్ష ్యంగా మంత్రి సీతక్క,స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి ఇంటింటి ప్రచారంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.చందా వరప్రసాద్ అభ్యర్థిత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో,మంత్రి సీతక్క పర్యటన మరింత ఉత్సాహాన్ని నింపనుందని నాయకులు తెలిపారు.పార్టీ గెలుపుకోసం కీలకమైన ఈ ప్రచారంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు,, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ అభ్యర్థి చందా వరప్రసాద్ కోరారు.

## ఘనంగా ఎక్స్ లెంట్ స్కూల్స్ వ్యవస్థాపకులు అప్జల్ బాషా జయంతి

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 5:**

మణుగూరులో ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు అప్జల్ బాషా 73వ జయంతిని శుక్రవారం స్కూల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అప్జల్ బాషా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ ఖాదర్, ఛైర్మన్ యూసఫ్, డైరెక్టర్ సమీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు గుమ్మడి నరసయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం

**చంద్ర అరుణ గుమ్మడి నరసయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం**

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త : ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ పై పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో నిర్మాత ఎన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో కథానాయకుడిగా కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటిస్తున్న సినిమా కథ ప్రజల మనిషి గుమ్మడి నరసయ్య ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు వామపక్ష ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ దేశపటంలోనే తన పేరును చిరస్థాయిగా నిలుపుకున్న వ్యక్తి అని కొనియాడారు. అట్లాంటి వ్యక్తి జీవితం పై ఈ రోజు సినిమా తీస్తున్న నిర్మాత దర్శకులకు



అభినందనలు తెలియజేశారు. ఈ సినిమా ప్రారంభోత్సవం వేడుక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, హెచ్ కన్వెన్షన్ హాల్లో నేడు ఉదయం 10,కి షూటింగ్ ప్రారంభమవుతుందని పార్టీ శ్రేణులు అభిమానులు శ్రేయోభిలాషులు ఈ ప్రారంభ వేడుకలకు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏరియా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మల్లెల వెంకటేశ్వర్లు పార్టీ పట్టణ నాయకులు పిల్లి మల్లేష్ వేముల గురునాథం కొత్తపల్లి రఘు అనబత్తుల నరేష్ పాల్గొన్నారు.




## సీఎంఓ ను కలిసిన ఐఎన్టీయుసీ నేతలు

**ఇల్లందు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను శుక్రవారం ఐఎన్టీయుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇల్లందు ఐఎన్టీయుసీ ఉపాధ్యక్షుడు, ఐఎన్టీయుసీ సెంట్రల్ జనరల్ సెక్రటరీ గోచికోండ సత్యనారాయణ లు కొత్తగూడెంలో కలిశారు. ఇల్లందు సింగరేణి వైద్యశాలలో మెయిల్ డాక్టర్ ను నియమించాలని అడగడం జరిగిందని, స్పందించిన సియంఓ త్వరలోనే నియమిస్తానని పేర్కొన్నట్లు వారు తెలిపారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

**తుంగతుర్తి, డిసెంబర్ 05 (ప్రభాత వార్త):**



స్థానిక సంస్థల ఎన్నికల్లో మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్అభ్యర్థులకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు సుధాకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సింగారం తండాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముందుగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి సింగారం తండా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని పార్టీ నాయకులు, వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకొని తమ ఓటు గుర్తులను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. జిల్లా మంత్రులు.ఉత్తంకుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామెల్ గారి సహకారంతో తం ప్రజలు నన్నుఆశీర్వదిస్తే గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ సౌకర్యం సింగారం తండానుఅన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామ సమస్యలు పరిష్కారం కొరకు పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంగోతు సోమ్లా నాయక్, ధరవత్ రవి, గూగులోతు శ్రీకాంత్, నరేష్, వార్డు సభ్యులు నిర్మల, కిరణ్, చిరంజీవి, పద్మ, ఝాన్సీ, రమేష్, భాస్కర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## .ఓటును అమ్మొద్దు అభివృద్ధిని మరవద్దు.

**.నూతనకల్.. డిసెంబర్ 05 ప్రభాతవార్త.**

.మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం చే త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కళాజాత నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఓటర్లు మద్యం, మాంసానికి అమ్ముడుపోయి ఓటును అమ్ముకోకూ డదని,నిజాయితీగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువతి,యువకులు వినియోగించుకోవలనీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,రీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి,గడ్డం ఉదయ్, పల్లెల రాము,మాగి శంకర్,పాక ఉపేందర్,మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి ్మ, ములకలపల్లి మల్లమ్మ,సిరిపంగి రాధ,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో ముందంజ

**తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఐల ఉపేందర్, వార్డు మెంబర్లు గ్రామంలోని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్నారు ఇప్పటికే గ్రామంలో అన్ని వార్డులలో ప్రచారం మొదలుపెట్టి దాదాపుగా తండాలు ఎస్సీ కాలనీ గ్రామాలలో ప్రచారంలో దూసుకెళ్తూ ముందంజలో ఉన్నారు తాటిపాముల గ్రామంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఉన్నప్పుడు తాటిపాములకు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తాటిపాములకు చేసింది ఏముందని నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు అనునిత్యం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతూ ఉండాలని ఆయన అన్నారు గత 20 సంవత్సరాలు నుండి మీ మధ్యనే ఉంటూ మీకు సేవ చేసే అవకాశం వచ్చిందని నన్ను ఆశీర్వదించి గెలిపించగలరని ఆయన అభిమానులు నాయకులను గ్రామ ప్రజలను కోరుతున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా. గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి ఓట్లువేసి గెలిపించాలని వేడుకున్నారు. ప్రజా సేవకుడిగా ప్రజా సమస్యలు తెలిసిన వాడిని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఆపదలో ఆదుకుంటూ సమస్యలను పరి ష్కరిస్తామన్నారు. ఉంగరం గుర్తు మీద ఓటు వేసి మీ బిడ్డగా దీవించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామ సమస్యలను పరిష్క రిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కారుపోతుల అంజయ్య దయ యాదవ్ కొర్నే ప్రవీణ్, గ్రామశాఖ అధ్య క్షులు కోటగిరి నరేష్, ఎర్ర శ్రీను, నాయని మల్లయ్య, దయా యాదవ్, నాయిని ఉపేందర్, భూపతి కొమురయ్య, యా మగాని అవిలయ్య, పెరుమాండ్ల పురుషోత్తం, వంగూరి లింగయ్య, స్వామి, ప్రేమ్ కుమార్, సరిత, యాకన్న, అంజి, అనిత, రామ్, సాగర్, రాములు, మహేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లంతా ఏకమై బీసీలను గెలిపించండి

**వలిగొండ డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

బీసీలంతా ఏకమై బీసీలను గెలిపించుకోండి అని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల బీసీలంతా ఏకమై బీసీలను గెలిపించుకోండి అని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బీసీలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వలిగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తున్నామని చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం తన సొంత గ్రామంలో బీసీలను పక్కనపెట్టి ఆయన కుటుంబ సభ్యులకు టిక్కెట్ ఇచ్చి సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటివరకు బీసీలకే సర్పంచ్ అభ్యర్థిని నిలబెడతానని చెప్పి తీరా ఎలక్షన్ సమయంలో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించి బీసీలను మోసం చేశాడని విమర్శించారు. వలిగొండ పట్టణ ప్రజలు,బీసీలు అంత ఏకమై తగిన బుద్ధి చెప్పాలని పట్టణ ప్రజలకుతగిన బుద్ధి చెప్పాలని పటకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తిరుమలగిరి డిసెంబరు 5 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో తాపే మేస్త్రి మేడిద జీవయ్య అనారోగ్యంతో మరణించడం తో గుండెపూరి భవన నిర్మాణ కార్మిక సంఘం (మేస్త్రీ యూనియన్) తరపున 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమం భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు పాక మల్లేష్, బలిక వీరయ్య, కొమ్ము ఎల్లయ్య, బండారి రామ్మూర్తి, మహేష్, జానీ, వీరయ్య, రమేష్, సంగటి వెంకన్న లగవత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

**తిరుమలగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

విద్యార్థులకు స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జడ్పీహెచ్ఎస్ గుండెపురి ఉపాధ్యాయ బృందం శుక్రవారం రోజు తమ పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థి సంఘ నాయకుని ఎన్నికలు అనే పేరుతో మాకు పోలింగ్ నిర్వహించారు. విద్యార్థుల నుండి నలుగురు అభ్యర్థులను ఎన్నికల్లో పోటీగా నిలిపి వారికి గుర్తులు కేటాయించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో అలాగే నిర్వహించారు. రెండు రోజుల ముందుగా నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించారు. ఉపసంహరణకు ఒక రోజు గడువు ఇచ్చి శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి ఆర్వో స్టేజ్ టు ఆఫీసర్, ప్రిసైడింగ్ ఆఫీసర్ పిఓ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఏపీఓ ఎన్నికల ఏజెంట్ మరియు మిగతా సిబ్బంది గా విధులు నిర్వహించిన వారంతా విద్యార్థులే. విద్యార్థులకు ఓటు హక్కు రాకముందే ఇలాంటి మాకు పోలింగ్ లో పాల్గొనడం వలన ఓటు ఏ విధంగా వేయాలి, ఎన్నికలు ఎలా జరుగుతాయి. వంటి విషయాలు విద్యార్థులకు అవగతమయ్యాయి. అదే విధంగా గ్రామాల్లో జరగనున్నటువంటి ఎన్నికల్లో డబ్బులు తీసుకోకుండా ఓటు వేయాలని, గ్రామాభివృద్ధి చేసేవారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని వారికే మీ తల్లిదండ్రులతో ఓటు వేయించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామారావు, వినోద, శివ, నాగరాజు, సృజన, స్వరూప పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులను భర్తీ చేసే రెగ్యులర్ చేయాలి

**నాగారం డిసెంబర్ 5 ప్రభాత వార్త.**

కార్మిక సంక్షేమ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి రెగ్యులర్ చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య డిమాండ్ చేశారు శుక్రవారం మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిషోర్ శర్మ కి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ కార్మిక సంక్షేమ విభాగంలో శాశ్వత అధికారులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంచార్జ్ అధికారులు ఉండడం వలన ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వీలు సౌకర్యంగా లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే శాశ్వత అధికారులను నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లెపాక సోమయ్య ప్రధా

# నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):
రోడ్డు విస్తరణ, నూతన కరెంట్ టవర్స్ పనులలో భాగంగా నేడు అనగా శనివారం అశ్వారావుపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త కరెంట్ టవర్స్‌పై 33కెవి, 11కెవి, ఎల్‌టి వైర్లు వేయడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పాత పోల్స్, వైర్లు తీసి వేయడం జరుగుతుందని కావున శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి వినాయకపురం రోడ్‌లోని రైస్ మిల్ వరకూ, పాత ఆంధ్రాబ్యాంక్ వీధి, దండాబత్తుల బజార్, గాంధీబొమ్మ సెంటర్, ముస్లింబజార్, చిన్నంశెట్టిబజార్, అంబేద్కర్ నగర్, గుర్రాలచెరువు రోడ్, రామాలయం బజార్, కోనేటి బజార్, తూర్పు బజార్‌లలో విద్యుత్ సరఫరాలో ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 3.30 వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# బిల్లుపాడు పంచాయితీ ఏకగ్రీవం అభినందించిన దయానంద్

తల్లాడ, డిసెంబర్ 05, ప్రభాతవార్త
మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఎనిక కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎంపికైంది.



నామినేషన్ల పర్వం శుక్రవారం ముగియడంతో కృష్ణవేణితో పాటు వార్డు సభ్యులు కూడా సింగిల్ నామినేషన్ రావడంతో వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిల్లుపాడు చరిత్రలో తొలిసారిగా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్‌కు చెందిన ఎనిక కృష్ణవేణి కుటుంబం దివంగత జక్కంపూడి కృష్ణమూర్తికి పూర్తి సహకారం అందించేది. కృష్ణవేణి మామ మొన్నటి వరకు సొసైటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఇటీవల గ్రామంలో పంచాయితీ ఎన్నికలు ఏకగ్రీవం కావడం కోసం నాయకులు చేసిన కృషి ఫలించిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా గ్రామంలో టిడిపి, కాంగ్రెస్ నాయకులు దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి ఇంటి వద్ద నుండి విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, సామినేని రామప్పారావు, డాక్టర్ రామకృష్ణ, జక్కంపూడి రమేష్, నాగులమీరా, రాందాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను అభినందించిన దయానంద్...

బిల్లుపాడు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎనిక కృష్ణవేణిను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లుపాడు పంచాయితీ అభివృద్ధికి తన శక్తి మేరా అభివృద్ధిలో భాగస్వాములవుతామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు బిల్లుపాడు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, ఇనపనూరి రమణ, రాయల లక్ష్మయ్య తదితరులున్నారు.

# తల్లాడ సర్పంచ్ అభ్యర్థిగా దగ్గుల రఘుపతిరెడ్డి నామినేషన్

తల్లాడ, డిసెంబర్ 05, ప్రభాతవార్త
తల్లాడ మేజర్ పంచాయతీకి కాంగ్రెస్ అభ్యర్థిగా దగ్గుల రఘుపతిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ఇంటి వద్ద నుండి ర్యాలీగా తరలివచ్చి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నంబూరి కనకదుర్గ, కాపా సుధాకర్‌లతో కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖల్ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ తల్లాడ పంచాయితీ అభివృద్ధికి కృషిచేస్తానని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల సహకారంతో తల్లాడను ఆదర్శంగా నిలుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, సీతారాములు, రేగళ్ళ పుల్లారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, షేక్ జమాల్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.



# నామినేషన్ స్వీకరణ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన..

## కల్లూరు డివిజన్ ఏసీపీ వసుంధర యాదవ్.ఐపీఎస్

ఏన్కూరు,డిసెంబర్ 05, ప్రభాత వార్త :
మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ సర్పంచ్..వార్డు సభ్యుల ఎన్ని కల నామినేషన్ స్వీకరణ పోలింగ్ కేంద్రాలను కల్లూరు డివిజన్ ఏసీపీ వసుం ధర యాదవ్ ఐపీఎస్ సందర్శించారు.మండల పరిధిలోని రేపల్లెవాడ..తూత క్కలింగ న్నపేట..గార్ల ఒడ్డు పంచాయతీ



కార్యాలయాలలో అధికారులు ఏ ర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆమె సందర్శించి..ఎన్నికల సిబ్బందితో మాట్లా డారు.నామినేషన్ ప్రక్రియను సమీక్షి ంచిన ఆమె కేంద్రాలలో నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులు..ప్రజల ఏర్పాట్ల గురిం చి అడిగి తెలుసుకున్నారు.అన్ని సౌకర్యాలు నామినేషన్ కేంద్రాలలో..సక్రమ ముగా ఉన్నాయని ప్రజలు ఆమెకు తెలిపారు.నామినేషన్ సందర్భంగా కేంద్రా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పో లీస్ బందోబస్తును పర్యవేక్షి ంచి..పోలీస్ అధికారులకు ఆమె సూచనలు చేశా రు.ఈ సందర్భంగా ఏసీపీ వసుంధర యాదవ్(ఐ.పీ.ఎస్ )మాట్లాడుతూ..ఏ దైనా ఇబ్బందులు ఉన్న వెంటనే ఏన్కూరు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇ వ్వాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారబోయిన సంధ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెప్టెన్ బంజర పంచాయితీ ఎన్నిక ఏకగ్రీవం

## సర్పంచ్ గా అరెం అచ్చమ్మ అచ్చమ్మ ను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం కెప్టెన్ బంజర పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయింది.పంచాయితీ సర్పంచ్ గా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు అరెమ్ రవి సతీమణి అరెం అచ్చమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సర్పంచ్ స్థానానికి ముగ్గురుఅభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయ గా వారిలో శుక్రవారం ఇరువురు అభ్యర్థు లు తమ నామినేషన్లను ఉపసంహరిం చుకోవడంతో అచ్చమ్మ ఎన్నిక ఏకగ్రీవం అయింది.అదే విధంగా పంచాయతీ పరిధిలోని 8 వార్డులు కూడా ఏకగ్రీవం కావడం జరిగింది.వాటిలో కాంగ్రెస్ మూడు,బిఆర్ఎస్ ఐదు వార్డు స్థానాల ను ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడం జరి గింది.పంచాయతీ అభివృద్ధి,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన దృష్ట్యా గ్రామస్తులు,రాజకీయ పక్షాలు సమిష్టిగా ఏకగ్రీవ ఎన్నికకు కృషి చేశారు. సమిష్టి కృషి ఫలితంగా ఇక్కడ పంచాయ తీ ఎన్నికల ఏకగ్రీవంగా జరిగింది.కాగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన అరెం అచ్చమ్మను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంత రావు,కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య అభినందించారు. పంచాయతీ అభివృద్ధికి,ప్రజలకు సుపరి పాలన అందించటానికి కృషి చేయాలని కోరారు.పంచాయతీ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరెమ్ రవి,నల్లమోతు వెంక టనరసయ్య,నల్లమోతు రవి,యల్లమద్ది నరసింహారావు,పుచ్చకాయల అప్పారా వు,పుచ్చకాయల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.






# మండలంలో కారు బీభత్సం

## నారంవారిగూడెంలో ఇంట్లోకి దూసుకువెళ్ళిన కారు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని నారంవారిగూడెం వద్ద శుక్రవారం సాయంత్రం కారు



బీభత్సం సృష్టించింది. అశ్వారావుపే!!టసత్తుపల్లి ప్రధాన రహదారిపై వెళ్తున్న షిఫ్ట్ కారు నారంవారిగూడెం వద్ద అదుపుతప్పి పల్టీకొట్టి రోడ్డుప క్కన గల ఓ ఇంట్లోకి దూసుకువెళ్ళింది. ఓ ఇంటి వరండాపై పడగా ఆ సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయింది. కాగా కారులో ఉన్న డ్రైవర్ స్వల్పగాయాలతో బయట పడ్డాడు.

# ఎన్నికల నియమావళిని పాటించాలి

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి!!సిఐ నాగరాజు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త):
2025 స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో సిఐ నాగరాజు శుక్రవారం మండలంలోని పలు పంచాయతీల్లో పర్యటించి నాయకులకు, ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. మండలంలోని ఊట్లపల్లి,



వేదాంతపురం, గాండ్లగూడెం, అనంతారం గ్రామ పంచాయతీలలో తన సిబ్బందితో పర్యటించి ప్రజలకు పలు అంశాలపై వివరించారు. ఈ క్రమంలో సిఐ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ఎన్నికల నియమావళిని ప్రతీ ఒక్కరూ పాటించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే వాఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో ఉద్దేశ్యపూర్వకంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యయాతి రాజు, అఖిల, సిబ్బంది, గ్రామస్తులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియ శాంతియుతంగా జరగాలి..

### ఎస్ఐ నారబోయిన సంధ్య.

*ఏన్కూరు,డిసెంబర్ 05, ప్రభాతవార్త :*

పోలింగ్ కేంద్రాలలో నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా జరగాలని ఎస్ఐ నారబోయిన సంధ్య అన్నారు.మండలంలో మూడోవ విడతలో ప్రారంభమైన సర్పంచ్..వార్డు సభ్యుల నామినేషన్ లో భాగంగా.. తిమ్మారావుపేట..బురద రాఘవపురం గ్రామాలలోని పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నా మినేషన్ల స్వీకరణ కేంద్రాలను



ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సంధ్య పరిశీలిం చారు.మండలంలో ఆరు గ్రామపంచాయతీ కేంద్రాలలో..ఒక మండల ప్రజాప రిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని..కేటాయించిన గ్రామపంచాయతీలలో నామినేషన్లు వేయాలని ఆమె అన్నారు.రాష్ట్ర ఎన్నిక ల కమిషన్ ఆదేశాల వరకు ప్రతి ఒక్కరు లోబడి ఉండాలని..గ్రామాలలో ప్రశా న్తత వాతావరణ కలిగి ఉండేలా ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.ఎన్ని కల నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటా యని ఆమె హెచ్చరించారు.నామినేషన్ సమయంలో పోలింగ్ అధికారులకు అభ్యర్థులు సహకరించి నామినేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని..రిటర్నింగ్ అధికారుల సూచన మేరకు ముగ్గురు మాత్రమే లోపలికి అనుమతించడం జరుగుతుందని ఆమె తెలిపారు.నామినేషన్ల పరిశీలన కేంద్రానికి సంబంధిం చి 100 మీటర్ల దూరంలోనే అందరు వేచి ఉండాలని..ఎవరు కూడా కేంద్రం లోనికి రాకూడదని..నామినేషన్ పూర్తి అయ్యేవరకు నిబంధనలను ప్రతి ఒ క్కరు పాటించాలని ఆమె కోరారు.

## ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2025 కు ఎంపికైన సాగి సుజాత.

*ఏన్కూరు,డిసెంబర్ 05, ప్రభాత వార్త :*

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2025 కు మండల కేంద్రమైన ఏను కూరు గ్రామానికి చెందిన..బురదరాఘవాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని సాగి సుజాత ఎంపికయ్యారు.డిసెంబర్ 6వ నుండి 9వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో చండీ ఘాఢ్ లో జరగబోవు ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2025 కు ఖమ్మం జిల్లా నుండి ఒకే ఒక ఉపాధ్యాయురాలు సాగి సుజాత ఎంపికైనారు.ఇండియా ఇం టర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2025 లో సైన్సు సఫారీ విభాగంలో ఆమె ఎంపికై న్నారు.భారతదేశం మొత్తం నుండి 200 మందిని ఎంపిక చేశారు..వీరిలో సా గి సుజాత ఒకరు.ఇండియా



ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ వారు నిర్వహించిన వికసిత్ భారత్ 2047 నందు భారతదేశము సాంకేతిక అభివృద్ధి ఎలా ఉండ బోతుంది అనే అంశంపై అత్యుత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి డేలీగాట్స్ గా ఆహ్వానించారు. విద్యా బోధనలో మెలకువలు.. అనే అంశం పైన వర్క్ షాపు లో పాల్గొంటారు.మనదేశములోనే ఉండే ఉపాధ్యాయులే కాకుండా..వివిద దే శాల శాస్త్రవేత్తలు..ఉపాధ్యాయులు పాల్గొన్నారు.సైన్స్ లో సింపుల్ సైన్స్ గే మ్ అనే అంశం పైన తర్ఫీద్ పొందుతారు.సైన్స్ ఫెస్టివల్ కు ఎంపికైనందున సాగి సుజాతను బురద రాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు నాగిరెడ్డి,పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## టేకులగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం!

*కారేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త*

సింగరేణి మండలం టేకులగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ వార్డు సభ్యులు ఒక్కొక్క నామినేషన్ దాఖలా చేయడంతో పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం కానుంది. నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంముగియటంతో సర్పంచు వార్డు సభ్యులకు ఒక్కొక్కరే నామినేషన్ వేశారు. అధికారకంగా అధికారులు ధ్రువీకరించాల్సి ఉంది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ బలపరిచిన సర్పంచ్



అభ్యర్థి గుమ్మడి సందీప్ వార్డు సభ్యులు. 1) బిక్కసాని భాస్కర్ 2) వేమూరి మిరియం 3) గుమ్మడి నరసింహారావు 4) ముక్తి సుబ్బారావు5) దోమల సీత 6)కోడెం రమణ 7) గోగ్గిల కృష్ణ8) మూడు లక్షి ్మ నామినేషన్ పత్రాలు వేశారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి ..

### తాటిపూడిలో ఎస్సై రామారావు

*వైరా రూరల్ డిసెంబర్ 5( ప్రభాత వార్త )*

వైరా మండలం తాటిపూడి లో గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామస్తులతో మరియు రాజకీయ పార్టీల నాయకులతో సర్పంచ్ అభ్యర్థుల తో వైరా ఎస్సై పి రామారావు శుక్రవారం రెండో ఎస్ ఐ పవన్ తో కలిసి



సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఒకరి మీద ఒకరు బెదిరింపులకు పాల్పడవద్దని మద్యం డబ్బు పంచితే చట్టపరంగా చర్యలు తప్పవని అందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు. ఒకరి పోస్టర్లు ఒకరు చింపడం ఫిర్యాదు చేయడం గొడవలు పెట్టుకోవడం చేయవద్దని పూర్తిగా పోలీసు నిగాలో గ్రామం ఉందని, నిత్యం పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టొద్దని సూచించారు .ఒక పార్టీ వారి మీద మరొక పార్టీ వారు రెచ్చగొట్టే విధంగా మాట్లాడొద్దని అలా మాట్లాడితే చట్టపరంగా చర్యలు తప్పని సూచించారు యువత ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి ప్రజాస్వామ్యంలో ఓటీ ఎంతో విలువైన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రాజకీయ నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రద్దయిన రైళ్లను పునరుద్ధరించండి

### రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వద్దిరాజు వినతి..

*కారేపల్లి : డిసెంబర్ 5 ప్రభాతవార్త*

ఇటీవల డోర్నకల్ భద్రాచలం మార్గంలోరద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కురాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిల్లీలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. భద్రాచలం రోడ్డు డోర్నకల్ మధ్యలో కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను నేటికీ పునరుద్ధరించకపోవడంతో సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ సమస్యను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.డోర్నకల్ భద్రాచలం, కాజీపేట మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని, కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. భద్రాచలం రోడ్ నుంచి సికింద్రాబాద్ కు ఉదయం పూట మరో రైలును మంజూరు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.






## నూతి సత్యనారాయణకు వేద పండితుల ఆశీర్వాదం

### పూర్ణకుంభంతో స్వాగతం

### గోమాతకు పూజలు

*వైరా టౌన్ డిసెంబర్ 5 (ప్రభాత వార్త)*

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ విజయ రాణి దంపతులను శ్రీ సత్యసాయి వేద పాఠశాల నందు శ్రీ సత్య సాయి సేవా సంస్థల నిర్వాహకులు వేద పండితులు దుర్భాకుల కుమార శర్మ అవధాని పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో దంపతులను ఆశీర్వదించారు. నూతన బాధ్యతలు చేపట్టిన మీకు ఆ సత్యసాయి దీవెనలు గోమాత దీవెనలు ఎల్లవేళలా మీ కుటుంబాలకు కలగాలని ఆశీర్వదించారు. అనంతరం వేద పాఠశాలలో నూతి సత్యనారాయణ దంపతులు గోశాలలో



గోమాతకుపూజలునిర్వహించారు.శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు సత్య సాయి సేవా సంస్థల జిల్లా సేవ నిర్వాహకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, భాస్కర్ రావులు నూతి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతి సత్యనారాయణ మాట్లాడుతూ వేద పండితుల ఆశీర్వాదం నా పూర్వజన్మ సుకృతమని అనుకుంటున్నానని మీ చల్లని దీవెనలు ఉన్నంతకాలం సాయిబాబా ఆశీస్సులు తో ముందుకెళతానని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ ఈరోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం వేద పండితుల ఆశీర్వచనం తీసుకోవడం మాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. నూతి సత్యనారాయణ విజయ రాణి దంపతులు దుర్భాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేద పాఠశాల సభ్యులు వైరా లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి శ్రీనివాస్ కు మద్దతు తెలిపిన ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లమల్ల కల్పన

*వైరా రూరల్ డిసెంబర్ 5 (ప్రభాతవార్త,)*

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామపంచాయతీ కి జరుగుతున్న ఎన్నికలలో ఇండిపెండెంట్ గా పోటీ ఇస్తున్న నల్లమల్ల కల్పన పోటీ నుంచి తప్పుకుంటూ బిఆర్ఎస్ కుటమి సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి శ్రీనివాసరావు కి మద్దతు తెలిపారు .తాను కూడా బిఆర్ఎస్ కుటమీ అభ్యర్థికే మద్దతు పలుకుతున్నానని బ్యాట్ గుర్తుకే అందరూ ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పరుచూరి రామారావు, మోరంపూడి బాబురావు, వాసిరెడ్డి రవి, కామినేని శ్రీనివాసరావు, మొరంపూడి మధు, మొరంపూడి ప్రసాదు, అయినాల కనకరత్నం, అయోధ్య, బండ్ల ప్రసాదు, సూర్యదేవర సత్యం. రామకృష్ణ,సర్పంచ్ అభ్యర్థి శెట్టిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# భారీ ర్యాలీతో గంగారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రేవతి నామినేషన్....







సత్తుపల్లి డిసెంబరు 5 ప్రభాతవార్త

ఈనెల 17వ తారీఖున జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోనే గంగారం గ్రామపంచాయతీ సర్పంచ్ బీసీ జనరల్ స్థానానికి అధికార కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి శుక్రవారం మంచి రోజు కావడంతో బలమైన ముహూర్తానికి మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) గ్రామ అభివృద్ధి ప్రదాత ,మండల యువ కాంగ్రెస్ నేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లా వారి బృందం ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ల ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి లా నేతృత్వంలో కాకర్ల రేవతిని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.నామినేషన్ కన్నా ముందుగా గంగారం గ్రామంలో గ్రామ ప్రముఖులు దాసరి వెంకటరామిరెడ్డి, దాసరి మధుమోహన్ రెడ్డి లా బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు హాజరై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిందాబాద్, జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మలనాగేశ్వరావు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందలనాయకత్వం వర్ధిల్లాలి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్,అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ నామినేషన్ కేంద్రమైన పంచాయితీ కార్యాలయానికి చేరుకొని సర్పంచి అభ్యర్థి కాకర్ల రేవతి, వార్డ్ సభ్యులు చేత నామినేషన్ శాఖలు చేయించారు. తనను అధికార కాంగ్రెస్ పార్టీ పంచాయితీ సర్పంచి అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర మట్టా దయా నందుల, గ్రామ ప్రముఖులు దాసరి వెంకటరామిరెడ్డి, గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డిల కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నన్నుమెజార్టీ ఓట్లతో గెలిపించాలని కాకర్ల రేవతి ప్రజలని కోరారు.భారీ ర్యాలీతో కాకర్లపల్లి సర్పంచ్ అభ్యర్థి నామినేషన్....మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు బలపరిచినసర్పంచి అభ్యర్థి చల్లారి వెంకటేశ్వరరావు శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని చల్లారితో నామినేషన్ వేయించడం జరిగింది.

# పార్టీకి వెన్నుపోటు పొడిచే అభ్యర్థులపై చర్యలకు సిఫార్స్....

### పంచాయతీల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలి....

### విలేకరుల సమావేశంలో అధికార పార్టీ ప్రముఖులు.....

సత్తుపల్లి డిసెంబరు5 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గం ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థులకి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి గెలిపించాలని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకి పాల్పడ్డ ఎంతటి వారినైనా పార్టీ చర్యలు తీసుకోవడానికి వెనకాడే ప్రసక్తే లేదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మూడు దశల్లో నిర్వహిస్తున్న సర్పంచి ఎన్నికల విషయంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తూ, గ్రామంలో బలమైన పేరున్న గెలుపు గుర్రాలు ను గత రెండు నెలల నుంచి రాష్ట్ర టీపీసీసీ అధిష్టానం సర్వేల ప్రకారం ఎంపిక చేసిన అభ్యర్థులను డిసిసి కమిటీ ఆమోదంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లఅనుమతులతో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రముఖులు విలేకరులకు సర్పంచ్ అభ్యర్థుల జాబితా ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో పదవుల్లో ఉన్న ఓ వ్యక్తి పేరుతో కాంగ్రెస్ పార్టీలో సర్పంచి అభ్యర్థులుగా రెబల్గా నామినేషన్లు వేయటం జరిగిందని అలాంటి వ్యక్తులు ఈనెల తొమ్మిదో తేదీ వరకు వేసిన నామినేషన్ లో విత్ డ్రా చేసుకోవాలని లేని పక్షంలో అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని అట్టి వారి పేర్లు అధిష్టాన వర్గం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, అధిష్టానం సూచించిన వ్యక్తులను గెలిపిస్తే అట్టివారికి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని, వారు వివరించారు. ఈ సమావేశంలో మండల , పట్టణ,కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కొత్తూరు ప్రభాకర్ రావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమలపాషా, చంద్రశేఖర్ రెడ్డి, పింగళి శామ్యూల్, చల్లారి వెంకటేశ్వరరావు, పలువురు ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థులు.....జనరల్ కేటాయించిన సర్పంచ్ అభ్యర్థులు, చెరుకుపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి , కిష్టారం, నరుకుల్లారాజేశ్వరి, బేతుపల్లి కొప్పుల శ్రీనివాసరావు, తుంబూరు చీకటి చిట్టి రావు, కిష్టాపురం పొన్నగంటి జోగారావు, జనరల్ మహిళ అభ్యర్థులు రేజర్ల పంచాయతీ సర్పంచ్గా భీమిరెడ్డి అరుణ, రామ గోవిందాపురం తోట హైమ, బొగ్గపాడు మోదుగుమూడి తులసీదేవి, రామానగరం ఒంటెద్దు వెంకటమ్మలను, ఎస్టి జనరల్ అభ్యర్థులుగా పాకల గూడెం ధారావతు సునీత, సిద్ధారం తోటకూర లక్ష్మయ్య, రుద్రాక్ష పల్లి పాయం నాగేంద్రబాబు, రేగళ్లపాడు కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అభ్యర్థి మెచ్చు దేవరాజ్, ఎస్టి మహిళ అభ్యర్థులు గౌరి గూడెం తోటకూర అనూష, యాతాల కుంట తాటి ఈశ్వరి, ఎస్సీ జనరల్ అభ్యర్థులు కొత్తూరు అయినంపూడి శ్రీనివాసరావు, తాళ్లమడ కోట కృష్ణ, ఎస్సీ మహిళ అభ్యర్థులు నారాయణపురం తెల్లూరి లక్ష్మి సదాశివుని పాలెం చాట్ల దుర్గ, బీసీ జనరల్ కాకర్లపల్లి చల్లారి వెంకటేశ్వరావు, గంగారం బీసీ మహిళ కాకర్ల రేవతులను అధిష్టానం పై అభ్యర్థులను ఎంపిక చేసింది.






# పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి....

### బిజెపి జిల్లా నేత నంబూరి....

సత్తుపల్లి డిసెంబర్ 5 ప్రభాతవా

ఈనెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచి వార్డ్ నెంబర్లను గెలిపించి గ్రామపంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ఖమ్మం జిల్లా బిజెపి కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు ప్రజలను కోరారు.సత్తుపల్లి నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్లు తప్పకుండా విజయం సాధిస్తారని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు జోష్యం చెప్పారు. శుక్రవారం సత్తుపల్లి మండలంలో రేచర్ల సర్పంచి అభ్యర్థిగా దేశి రెడ్డి సత్యవతి, గౌరు గూడెం సర్పంచ్ అభ్యర్థిగా టీ పూజిత, కిష్టాపురం సర్పంచ్ అభ్యర్థిగా జోగారావు, రేజర్ల సర్పంచ్ అభ్యర్థిగా దేశ్ రెడ్డి సత్యవతి, కిష్టారం సర్పంచ్ అభ్యర్థిగా టీ మధు నామినేషన్లు వేయడం జరిగింది అని ఆయన అన్నారు. సత్తుపల్లి మండలంలో ఐదుగురు సర్పంచి అభ్యర్థులుగా 12 వార్డులకు బిజెపి బలపరిచిన అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని, అలాగే కల్లూరు మండలం లో ఐదుగురు వేంసూరు మండలంలో ముగ్గురు సర్పంచి స్థానాలకు, పెనుబల్లి మండలంలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని గత ప్రభుత్వంగ్రామపంచాయతీలకు వచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించిందని తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడిందని అందుకు తగ్గట్టుగానే ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను ఎంతవరకు నెరవేర్చిందో ప్రజలు గమనిస్తున్నారని గ్రామ స్వరాజ్యం ఒక బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని నంబూరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరంరాజు కార్యదర్శి మిశ్రా మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి సాలి శివకృష్ణ నాగులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ కు ప్రతిరోజు 6 ఏసి సర్వీసులు...

### డిపో మేనేజర్ సునీత...

సత్తుపల్లి డిసెంబర్ 5 ప్రభాత వార్త

సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి ప్రతిరోజు ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర రాజధానికిఆరు ఏసీ డీలక్స్ బస్సులు ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు.సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ కు ప్రతిరోజు ఆరు ఏసి సర్వీసులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సత్తుపల్లి నుండి ఏసీ సర్వీసులు ఉదయం ఒకటి రాత్రి ఒకటి మాత్రమే ఉండేవని అదనంగా నాలుగు సర్వీసులను నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ కు ఉదయం 7.45, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 9.45, 10.30 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగా బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లికిఉదయం 8.00, 9.00, 10.00 గంటలకు... రాత్రి 9.00, 10.00, 11.00 గంటలకు ఏసీ బస్సులు ఉన్నట్లు డిఎం సునీత తెలిపారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ వయ. ఎంజీబీఎస్, ఎస్ ఆర్ నగర్, అమీర్పేట్ , కూకట్పల్లి, మియాపూర్ క్రాస్ రోడ్డు, లింగంపల్లి, ద్వారా బీహెచ్ఈఎల్ వెళుతుంది అని అన్నారు. సత్తుపల్లి నుండి బీహెచ్ఈఎల్ బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి ప్రయాణించే ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఊట్కూరు సునీతకోరారు.



# జిల్లాలో మరో 13 పాఠశాలలో ఏ.ఐ. విద్యకు ప్రతిపాధనలు

### ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి వెల్లడి

### ముజ్జుగూడెం పాఠశాల ఉపాధ్యాయుల పని తీరు పై ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి

### ఉపాధ్యాయుల పని తీరు బాగా లేదన్న ఏయంఓ

*నేలకొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*

జిల్లాలో రెండో విడతలో మరో 13 పాఠశాలలో ఏ.ఐ. విద్య ను ప్రారంభించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ముజ్జుగూడెం, సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఏ.ఐ. విద్య పని తీరును పరిశీలించారు. ముజ్జుగూడెం పాఠశాలను సందర్శించిన సమయంలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాను. ఒక్క ఉపాధ్యాయడు మాత్రమే ఉన్నారు. ఎలాంటి అనుమతులు, సమాచారం లేకుండా ఉపాధ్యాయుడు గైర్హాజర్ కావటం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమయ పాలన పాటించని



ఉపాధ్యాయుడు పై ఆయన అగ్రహాం వ్యక్తం చేశారు. 40 శాతం పని దినాలలో ఉపాధ్యాయుడు సెలవులో ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం



చేశారు. 9 మంది విద్యార్ధులకు ఇద్దరు టీచర్లు ఉన్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్ధుల సంఖ్య ను పెంచటంలో విఫలమయ్యారని అన్నారు. ఉపాధ్యాయుల పని తీరు బాగలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సదరు ఉపాధ్యాయుల పై డీఈవో కు నివేదికను ఉన్నట్లు ఆయన చెప్పారు. అనంతరం, నేలకొండపల్లి ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్ధులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో ఏయంఓ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఏ.ఐ. విద్యలో ఈసీఆర్ పాత్ర కీలకం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ ను భాగస్వామ్యులు చేయాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ విద్య ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఆయా పాఠశాల ప్రధానోఫాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి పిలుపు

*నేలకొండపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి శ్రీలత, ఉపేందర్ దంపతులను నేలకొండపల్లి నందు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, హనుమంతరావు దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేగూరి వాసవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను



చైతన్య పరచాలని ఆమె చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోటీలో రెబల్స్ మచ్చికకు యత్నాలు

### మూటాపురంలో కూటమి నాయకుల చర్చలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఖిరెబల్స్ఖి అభ్యర్థులను బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఇదే అదునుగా భావించి కూటమి నాయకులు అధికార పార్టీ నాయకుల అభ్యర్థులతో చర్యలు ప్రారంభించారు. నేలకొండపల్లి మండలం లోని మూటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి రావెళ్ల కృష్ణారావును శుక్రవారం సీపీఎం, సీపీఐ, బీజేపీ, టీడీపీ,



బీఆర్ఎస్ కూటమి నాయకులు కలిశారు. తన నామినేషన్ ను ఉపసంహరించుకుని కూటమి కి మద్దతు ఇవ్వాలని ఆకూటమి నాయకులు చర్చలు నిర్వహించారు. రెబల్ అభ్యర్థి తో పాటు తన అనుచరులతో కలిసి రావెళ్ల కృష్ణారావు చర్చలో పాల్గొన్నారు. చర్చలో రావెళ్ల కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు బెల్లం వాసు, కూటమి నాయకులు ఇంటూరి ఆశోక్, గుగులోత్ వీరు, నున్నా రవికుమార్, చావా కిరణ్, బెల్లం పుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు, చావా కోటేశ్వరరావు, ప్రవీణ్, భాగం మురళీ, చావా రమేష్, శ్రీరాములు, శ్యామిలేటి బాబు, దూదిపాల బాబు, నవీన్, హరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ కలిసిన హాఫీజుద్దీన్

*కూసుమంచి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘకాలంగా పనిచేస్తున్న నాయకులకు సమున్నతమైన స్థానం కల్పిస్తామని తెలంగాణలో పార్టీ వ్యవహారాల ఇన్ చ ా ం ్ జ మీనాక్షి నటరాజన్ తెలిపారని కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు మహ్మద్ హాఫీజుద్దీన్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యేల ఓల్డ్ క్వార్టర్స్ నందు కాంగ్రెస్ నాయకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ ఆహ్వానం మేరకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లానాయకులు మహ్మద్ హాఫీజుద్దీన్ తోపాటు యువజన నాయకుడు బెల్లంకొండ శరత్ పాల్గొన్నారు.






# ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న రెబల్స్..

### నేడు ఉపసంహరణలకు అవకాశం..

### ఢీ అంటే ఢీ అంటున్న పోటీదారులు

### తలల పట్టుకుంటున్న పార్టీల నాయకులు

### కొలిక్కిరాని సంప్రదింపులు..

### పనిచేయని బుజ్జగింపులు..

*కూసుమంచి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) :*

పంచాయతీలలో రాజకీయం రసవత్తరంగా మారింది. కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలలో ఒక్క లాల్ సింగ్ తండా తప్ప మిగతా అన్నిచోట్ల అభ్యర్థులు అధికార, ప్రతిపక్షపార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నాయకులు కేటాయించిన వ్యక్తులే కాక, రెబల్ అభ్యర్థులు ఇద్దరుకంటే ఎక్కువమందే నామినేషన్లు వేసి సవాల్ విసురుతున్నారు. బుధ, గురువారాలలో మండలంలోని అన్ని రాజకీయపార్టీ నాయకులు రెబల్ వేసిన అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నాలు చాలా చోట్ల ఫలించలేదు. నేడు (శనివారం) నామినేషన్ ఉపసంహరణకు ఆఖరు తేదీ కావడంతో నాయకులు రెబల్ అభ్యర్థులను క్యాంపులు, సమావేశాలు, అభిప్రాయ సేకరణలతో హడావుడి చేస్తున్నట్లు సమాచారం. ఎట్టకేలకు మండలంలో లాల్ సింగ్ తండా తప్ప మిగతా ఏ గ్రామంలో ఏకగ్రీవం అయ్యే అవకాశం కనిపించడంలేదు.. ఒకవేళ అయితే నాయకుల శ్రమ ఫలించినట్లేననే వాదనలు వినిపిస్తున్నాయి. కానీ అభ్యర్థులు మాత్రం ససేమిరా అంటున్నట్లు, సంతంత్రంగా గెలిచి తీరుతామని, గెలిచిన తరువాతే పార్టీ కార్యాలయాల మెట్లు ఎక్కుతాం అని శపథం చేస్తున్నాట్లు వినికిడి. మా బలం ఏంటో నిరూపించుకుంటాం..అంతే కానీ మమ్ముల్ని బుజ్జగించి పక్కకు కూర్చోబెట్టమాకండి అని నాయకులకు సమాధానం చెబుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా సమయం 24గంటలే ఉందికాబట్టి నాయకుల సంప్రదింపులు ఎంతవరకు పనిచేస్తాయో కొన్ని గంటల్లో తేలనుంది.

# మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం..

### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### ఎయిడ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ కే శ్రీనివాస్

*కూసుమంచి, డిసెంబర్ 5 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు శుక్రవారం బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని గురువారం కేంద్ర స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల విద్య ఆరోగ్యం, జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. బాల్ వివాహం చేయడం వల్ల నూరుశాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు. వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు, ప్రభుత్వ అధికారు లు, యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారా బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ టీమ్ మెంబర్ భాస్కర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని అజిత, ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సోమలింగం యాదవ్, రమ్య, నరసింహారావు, కళ్యాణి, శ్యామ్, స్నేహలత, విజయ్, పశుపతి, పృధ్వీ, సతీష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో అధికోత్పత్తి సాధించాలి

### మణుగూరు ఏరియా లో పర్యటించిన డైరెక్టర్ (పీ పీ) కొప్పుల వెంకటేశ్వర్లు



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్05:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (పీపి) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో అయన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి కేసిహెచ్ లో బెల్ట్ లోడింగ్ సిస్టమ్ ప్రక్రియను, అలాగే పీకే ఓసీ2, పీకే ఓసి4, మణుగూరు ఓసిలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. తొ లుత మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి మొత్తంలో అధికోత్పత్తి సాధనలో అగ్ర భాగంగా నిలిచిన మణుగూరు ఏరియా 202526 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 115 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 202526 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 76 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలన్నారు. మణుగూరు ఏరియా నుండి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి కూడా ఎంతో అవసరం కాబట్టి ఏరియా నుండి అధికోత్పత్తికి అవసరమైన అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(సర్వే) ఎన్. రాఘవేంద్ర రావు , ఎస్ వో టూ జీఎం బి. శ్రీనివాస చారి , ప్రాజెక్ట్ అధికారి పీకేఓసి ఎం. శ్రీరమేష్, డిజిఎం (కేసిహెచ్ పి) ఆర్ ఎస్ గౌడ్ , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్ర రావు, మేనేజర్ పీకేఓసి2 సురేశ్ కుమార్, మేనేజర్ ఓసీ4 శ్రీ రమణ రెడ్డి , మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్ , ఏరియా సెక్యూరిటీ అధికారి శ్రీ కె. శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్ కేంద్రాన్ని, చెక్ పోస్టును సందర్శించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. రేగళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం ఎస్పీ సందర్శించారు. అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులను,ఎన్నికల అధికారులను నామినేషన్ ప్రక్రియ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్పోస్టును సందర్శించారు. అక్కడ వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, మరే ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్పోస్టుల వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్ మైదానము నందు వార్షిక కవాతు ప్రదర్శన

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 5**



**ప్రభాతవార్త:** మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్ లో శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా బెటాలియన్ హెడ్ క్వార్టర్ మైదానములో బెటాలియన్ పోలీసు సిబ్బందిచే కవాతు(పరేడ్) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి హాజరై పరేడ్ను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ... పోలీసు సిబ్బంది నైపుణ్యం, క్రమశిక్షణ, ప్రజా సేవలో పరిపూర్ణత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే అధికారులు , సిబ్బంది తమ తమ విధులలో, భద్రతాపరమైన కార్యకలాపాల్లో మరింత బాధ్యతతో, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని సూచించారు. పరేడ్ అనంతరం పోలీసు సిబ్బంది యొక్క కిట్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బాబ్బాబు.. ఈసారి ఊరుకోరాదే...!!




### పోటీదారులకు బుజ్జగింపు.. గెలుపు కోసం యత్నాలు

**ఏన్కూరు,డిసెంబర్ 05, ప్రభాతవార్త :** బాబ్బాబు..ఈసారి జర ఊరుకోరాదే.. నీవు ఊరుకుంటే.. నేను గెలుసుడు.. ఈజీ అయితదే.. ఎంత ఖర్చైనా..నేను పెట్టుకుంటా.. నీ దగ్గర అంత డబ్బులు లేవు కదా..ఈసారి నాకు వదిలిపెట్టు..నిన్ను మర్చిపోను..ఎలాగైనా మనోడే గెలవాలి..అవతలి వాళ్లను బుజ్జగించుకో..బ్రతిలాడో..పోటీ నుండి వినిమిప చేస్తాను.ఎన్నికలు జరిగే గ్రామాలలో ఇలాంటి ముచ్చట్లే వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల గ్రామపంచాయతీ సర్పంచ్..వార్డు సభ్యుల కోసం జరుగుతు న్న ఎన్నికలలో పోటీదారుల మధ్య కొన్నిచోట్ల నువ్వా..నేనా అనే పరిస్థితి ఉండగా..మరి కొన్ని ప్రాంతాల్లో పోటీ చేసే వాళ్ల కోసం వెతుకులాడాల్సిన ప రిస్థితి ఉంది.నామినేషన్ గడువు ముగియడంతో.. ఇప్పటికే నామినేషన్లు వే సినవారు తమకు పోటీగా నామినేషన్లు ఎవరు వేస్తున్నారు. నామినేషన్ వేసి న వ్యక్తి తమకు నిజమైన పోటీదారుడా..అతని వల్ల తమ గెలుపుకు ఎలాం టి ప్రభావం ఉంటుంది అనే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు.నా మినేషన్ వేసిన వాళ్లలో గట్టి పోటీదారుడు ఉంటే ఎలాగైనా..అతడిని పోటీ నుండి విరమిం పజేయాలని కొంతమంది ప్రయత్నించగా..మరి కొంతమంది నేరుగా పోటీ దారుల వద్దకు వెళ్లి బ్రతిమిలాడో..బుజ్జగించి..నాకు ఇది జీవ న్మరణ సమస్య..ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వు..ఎంపీటీసీ ఎన్నికల్లో నిన్ను గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా అని ప్రమాణాలు చేస్తున్నారని తెలుస్తోంది.మరి కొన్ని గ్రామాలలో ఓడిపోయిన సరే నేను మాత్రం పోటీ నుం చి విరమిచ్చను అని కొంతమంది మంకు పట్టుకున్నారు..అలాంటి ఆ కులపె ద మనిషొ..ఇతర పెద్ద మనుషుల్లో చెప్పినా కూడా ససేమేరా అంటున్నారు.ఓట్లు చీలిపోతాయి..మీ పట్టుదల వల్ల ఎదుటి వ్యక్తి గెలుస్తాడు అని చెప్పిన ప్పటికీ మంకు వీడడం లేదు.నీవు ఇప్పటివరకు పెట్టిన ఖర్చు ఇస్తాము..మ రోసారి అవకాశం వస్తే మేము దగ్గర ఉండి నిన్ను గెలిపిస్తామని..కొందరికి న చ్చ చెప్పున్నారు.ఇలా పోటీదారులు..పోటీదారులకు మద్దతు ఇస్తున్న పెద్ద మ నుషులు బిజీ బిజీగా ఉంటున్నారు.ఏది ఏమైనా నామినేషన్ గడువు ముగి యడంతో గ్రామాలలో ఎక్కడ చూసినా..ప్రజలు చర్చోప చర్చలు చేస్తూ కనబ డుతున్నారు.

## యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చండి

### జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**




యువతీ, యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని జిల్లా క్రీడా అధికారి పరంధామరెడ్డి సూచించారు. జనవరి నెల 5 తారీకు నుండి 9 తారీఖు వరకు పంజాబ్ రాష్ట్రం చండీఘర్ లో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన కాకతీయ యూనివర్సిటీలో బి.పేడ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న క్రీడాకారుడు యాసం జంపన్న ఎంపికయ్యారు.ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలలో 86 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం జిల్లాస్పోర్ట్స్ అథారిటీ అధికారి పరంధామ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆల్ ఇండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన జంపన్న ను జిల్లా క్రీడాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఆఫీస్ సిబ్బంది తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.